



# విజయభాను







విశాఖపట్నం, ఆదివారం 24-11-2019 | VIJAYABHANU DAILY ⭑ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 66 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# మహా సీఎంగా ఫడ్నవీస్



- రెండవ సారి సీఎంగా బాధ్యతలు
- డిప్యూటీ సీఎంగా అజిత్ పవర్

హైదరాబాద్: ఇది ఊహించని షాక్. మహారాష్ట్ర రాజకీయాలు థ్రిల్లింగ్ మలుపు తిరిగాయి. శనివారం ఉదయం ఆ రాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ రెండవ సారి ప్రమాణం చేశారు. మహారాష్ట్ర ప్రజల కోసం తాను సీఎంగా బాధ్యతలు చేపట్టినట్లు ఫడ్నవీస్ తెలిపారు. అజిత్ పవర్ డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేశారు. శివసేనతో పొత్తు పెట్టుకుని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసినా.. బీజేపీ ఆ పార్టీకి షాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఫడ్నవీస్, అజిత్‌లకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా తన ట్విట్టర్‌లో కంగ్రాట్స్ చెప్పారు. ఉద్ధవ్ థాకరే సీఎం అవుతారని శుక్రవారం ఎన్సీపీ కూటమి ప్రకటించినా రాత్రికి రాత్రే ఊహించని పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఫడ్నవీస్ ప్రమాణం తర్వాత మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన ఎత్తివేశారు.

**కిచిడీ వద్దు..**

మహారాష్ట్ర గవర్నర్ భగత్ సింగ్ కోశ్యారీ శనివారం ఉదయం రాజ్‌భవన్‌లో ఫడ్నవీస్, అజిత్ పవార్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తర్వాత ఫడ్నవీస్ మీడియాతో మాట్లాడారు. ప్రజలు మాకు స్పష్టమైన మెజారిటీని ఇచ్చారన్నారు. కానీ ఫలితాల తర్వాత ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకునేందుకు శివసేన ప్రయత్నించిందని ఆరోపించారు. దాని వల్లే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించామని తరువాయి 2లో..

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

- సత్యసాయి సేవలు వెలకట్టలేనివి
- ఘనంగా సాయి 94వ జయంతి వేడుకలు
- కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ



అనంతపురం : పుట్టపర్తి సత్యసాయి 94వ జయంతి వేడుకలకు కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ హాజరయ్యారు. ఈ సందర్భంగా గడ్కరీ మాట్లాడుతూ.. సత్యసాయి తన భోదనలతో మానవునిలో మానవత్వాన్ని, ఆధ్యాత్మికతను మేల్కొల్పారని తెలిపారు. విద్య, వైద్య, తాగునీటి రంగాలకు సత్యసాయి అందించిన సేవలు వెలకట్టలేనివని తరువాయి 2లో..

## బీజేపీ వికృత క్రీడ ఆడుతోంది



- అధికారం కోసం పార్టీలో చీలికతెస్తోంది
- ఈవీఎంలతో ఆట ముగించింది
- కొత్త గేమ్ మొదలెట్టింది
- శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే

ముంబై: మహారాష్ట్రపై బీజేపీ సర్జికల్ స్ట్రయిక్ చేసిందని శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలో శనివారం ఉదయం రాష్ట్రపతి పాలన ఎత్తివేయడం.. బీజేపీ ఎల్పీనేత దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా, ఎన్సీపీఎల్పీ నేత అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం వెనువెంటనే జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఎన్సీపీ-శివసేన ఉమ్మడిగా మీడియా సమావేశం ఏర్పాటు చేశాయి. ఈ సమావేశంలో ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడుతూ.. బీజేపీ వికృత క్రీడ ఆడుతోందని, దేశం మొత్తం దాన్ని గమనిస్తోందని, పార్టీ ఆడుతున్న నాటకం తప్పకుండా బహిర్గతం అవుతుందని చెప్పారు. బీజేపీ అన్ని నిబంధనలను అతిక్రమించిందని, అధికారం కోసం పార్టీల మధ్య చీలిక తెస్తోందని ఉద్ధవ్ ఆరోపించారు. బీజేపీ విభజన రాజకీయాలకు పాల్పడుతోందని, హర్యానా, బీహార్‌లోనూ ఇదే చేసిందని ఠాక్రే విమర్శించారు. తరువాయి 2లో..



## రైతుకు గిట్టుబాటు ధర కల్పించింది వైకాపా ప్రభుత్వమే

### డిప్యూటీ సీఎం ఆళ్లనాని

పశ్చిమగోదావరి : జిల్లా కేంద్రమైన ఏలూరు మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిప్యూటీ సీఎం ఆళ్లనాని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా.. ధాన్యం కొనుగోలుకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చెందుతుందన్నారు. జిల్లాలో 300 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఈ కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహిస్తామని వెల్లడించారు. రైతు భరోసా అమలు చేసి లక్షలాది తరువాయి 2లో..

## తిరుమల చేరుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి



తిరుమల : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్ఏ బోబ్డే శనివారం తిరుమలకు చేరుకున్నారు. టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో సింఘాల్‌లు ఆయనకు స్వాగతం పలికారు. శనివారం రాత్రి పద్మావతి అతిథి గృహంలో బస చేసి, ఆదివారం శ్రీవారి దర్శనం చేసుకుంటారు.

## అంతా గవర్నర్ విచక్షణాధికారమే

లక్నో : మహారాష్ట్ర పరిణామాలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. శనివారం లక్నోలో జరిగిన ఓ కార్యక్రమంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. గవర్నర్‌కున్న విచక్షణాధికారాల ప్రకారమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని పార్టీని ఆహ్వానించారని స్పష్టం చేశారు. మహారాష్ట్ర సంఘటనలపై ఈ విషయంలో నేనెలాంటి వ్యాఖ్యలూ చేయను. ఇది పూర్తిగా గవర్నర్ విచక్షణాధికారం ప్రకారమే జరిగింది అని ఆయన అన్నారు.

## రైతులకు అండగా అనేక పథకాలు

- అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సే లక్ష్యం
- వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు



అనకాపల్లి : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధితో పాటు సుస్థిరాభివ ృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి కృషి చేస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు పేర్కొన్నారు. మండల వైకాపా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం రింగ్ రోడ్డులో శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యకర్తలు నాయకులతో భారీ బహిరంగ సభలు నిర్వహించారు. మంత్రి కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదల అభ్యున్నతికి విశేషంగా ముఖ్యమంత్రి క ృషి చేస్తున్నట్లు వివరించారు రైతులను ఆదుకోవడంలో భాగంగా రైతు భరోసా పథకాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపాకి పట్టం కట్టాలని కోరారు. ఎంపీ సత్యవతి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ తరువాయి 2లో..

## హైదరాబాద్‌లో ఘోరప్రమాదం

### పైవంతెన పైనుంచి పడిన కారు

- ఒక మహిళ మృతి
- ఇద్దరికి తీవ్రగాయాలు

వార్త 8వ పేజీలో..

# నిరుద్యోగులకు వరం ఉపాధిజ్యోతి

### రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్




శ్రీకాకుళం : నిరుద్యోగులకు ఉపాధి జ్యోతి ఒక వరమని, వారందరికీ ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేసున్నదని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన క ృష్ణదాస్ పేర్కొన్నారు. శనివారం జిల్లా గ్రామీణ అభివ ృద్ధి సంస్థ మరియు సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్ మెంట్ జెనరేషన్ అండ్ ఎంటెర్ ప్రైస్ డెవలెప్ మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ) లు సంయుక్తంగా నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని అన్నారు. పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజల అవసరాలను తెలుసుకున్నారని, ప్రభుత్వం ఏర్పాటయిన అనంతరం ప్రజల అవసరాలను తీర్చడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేస్తున్నారని, 4 నెలల అచిర కాలంలోనే 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిదేనన్నారు. మారు మూల గ్రామాలలోని యువతీయువకులకు సైతం ఉపాధి అవకాశాలు కలిగించడానికి ఆగస్టు 23న ఉపాధి జ్యోతి అనే వెబ్ సైట్ ను ప్రారంభించారని తెలిపారు. ఇందులో ఇప్పటికే 30 వేల మంది నమోదయ్యారని చెప్పారు. ఒకే సారి పెద్ద ఎత్తున ఉపాధి కల్పించడానికి నియోజకవర్గస్థాయిలో జాబ్ మేళా నిర్వహించడం తరువాయి 2లో..




# రెవెన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : ఎమ్మెల్యే అధీప్‌రాజ్



సబ్బవరం : గ్రామాల్లో ఉన్న రెవెన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధీప్‌రాజ్ స్పష్టం చేసారు. మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమావేశానికి శనివారం ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే అధీప్‌రాజ్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలపై ఒక ప్రణాళిక తయారు చేసుకుని ఒక గ్రామానికి 3 రోజులు చొప్పున మండలం లోని 24 పంచాయితీల్లోను రెవెన్యూ సమస్యలపై రైతులతో చర్చించివారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రైతు భరోసాపై నూటికి నూరు శాతం రైతులందరికీ అందేలా చూడాలని అన్నారు. గ్రామాల్లో రైతుభరోసా సమస్యలు ఉంటే వాటికి పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు.నారుపాడు, నల్లరేగిలపాలెం, బాట జంగాలపాలెం, పైడివాడ, పైడివాడ అగ్రహారం ఇరువాడ, అసకపల్లి, మొదలగు గ్రామాల్లో ఉన్న సమస్య లను పరిష్కరించాలని అధికారులను కోరారు. ప్రభుత్వ భూములను ఎవ్వరూ ఆక్రమించరాదని ఎవ్వరైనా ఆక్రమిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. నల్లరేగిలపాలెం శ్మశాన వాటికకి పర్మినెంట్ రోడ్డు వేయించాలని ఎమ్మార్వో రమా దేవిని ఆదేశించారు. గ్రామాల్లో ఇళ్లు లేని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. రైతుల భూమి మీద ఉండే వెబ్ ల్యాండ్‌లో వేరే పేరు ఉండడం వల్ల పాస్ బుక్‌కు ఇబ్బంది పడుతున్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్వో కె.రమాదేవి, విఆర్వో జిల్లా అధ్యక్షులు సబ్బవరపు త్రినాధ రామకాసు,జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, సబ్బవరపు ముత్యాల నాయుడు, వనం అచ్చెంనాయుడు, గొర్లె అచ్చెం నాయుడు, గొర్లె ఉమా మహేశ్వరరావు, తుంపాల అప్పారావు, మండల సముద్రం, ధనిమిరెడ్డి శ్రీను, శరగడం రాము,దాసరి నరశింహులు, కాపుశెట్టి శ్రీను, కర్రి బాబు, విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## లాకప్ డెత్‌పై 30న విచారణ

### ఆర్. డి.వో. కె.పెంచల కిషోర్

విశాఖపట్నం: గణవ భరత్ సింగ్ తండ్రి జై సింగ్ అనే ఆసామిని విశాఖపట్నం సెంట్రల్ జైలు నుండి డిసెంబరు 10వ తేదీన చికిత్స నిమిత్తం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించిన తర్వాత వైద్య అధికారుల పర్యవేక్షణలో చికిత్స పొందుతూ డిసెంబర్ 20న మరణించినట్లుగా వైద్యులు ధ్రువీకరించారు. సదరు మరణమును లాకప్ డెత్ గా పరిగణించి మెజిస్టీరియల్ విచారణ జరుపుటకు విశాఖపట్నం రెవిన్యూ డివిజినల్ అధికారి మరియు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ వారిని విచారణ అధికారిగా నియమించారని, దీనిపై 30న విశాఖపట్నం ఆర్డీవో కార్యాలయంలో విచారణ నిర్వహింపబడుతుందని ఆర్డీవో కె.పెంచల కిషోర్ తెలిపారు. సదరు వ్యక్తి మరణమును గూర్చి తెలిసిన వారు పై విచారణకు హాజరై సమాచారం రాత పూర్వకంగా గాని మౌఖికంగా గాని తెలియజేయవలసిందిగా కోరుతూ ఆయన ప్రకటన ద్వారా తెలిపారు.

## 26న అన్నవరం లో భారత రాజ్యాంగ దినోత్సవ ర్యాలీ



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహేబ్ డా.బి.ఆర్ .అంబేద్కర్ 70 సంవత్సరముల క్రితం భారత రాజ్యాంగాన్ని రచించిన సందర్భంగా ఈ నెల 26వ తేదీన భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పే విధంగా అన్నవరం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహణకు సంబంధించిన కర పత్రికను శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ఇండియా మిషన్ నాయకులు మరియు స్థానిక నాయకులు కలిసి విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు శెట్టిబత్తుల.కుమార్ రాజా,సరమర్ల. మధుబాబు, రాజాల.చిట్టిబాబు,కొల్లాబత్తుల. దిలీప్,బోడపాటి.శ్రీను,రాయి.శ్రీను,తాడి.సింహాచలం, తాటిపాక.సింహాచలం, కొత్తపల్లి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 27న సత్యదేవుని హుండీలు లెక్కింపు



అన్నవరం..... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు ఈ నెల 27వ తేదీన లెక్కించుటకు సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు యావన్మంది భక్తులకు,గ్రామస్థులకు తెలియజేయుడమైనది.

## దివ్యాంగులకు ఆటల పోటీలు



అచ్యుతాపురం : ఈ నెల 26 తేది నుండి పూడిమడకలో దివ్యాంగులకు ఆటలు పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీ స్వామి వివేకనంద దివ్యాంగుల అసోసియేషన్ అధ్యక్షులు మేరుగు నూకరాజు శనివారం తెలిపారు .ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ స్థాయి లో శ్రీ స్వామి వివేకనంద దివ్యాంగుల అసోసియేషన్ ఆద్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు . దివ్యాంగులు ఈ ఆటలు పోటిలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు . పాల్గొనేవారు 9010935463 , 7993244998 ఫోన్ నెం .లను సంప్రదించాలన్నారు .

## జీవీఎంసీ వార్డు కార్యాలయం వద్ద రగడ .....

**వైసిపి మహిళ వార్డు అధ్యక్షరాలు ఇద్దరు వైసిపి సోషల్ మిడియా వ్యక్తులు తమ విధులకు ఆటంకం కల్పిస్తూ మాపై దాడిగి దిగుతున్నారంటూ పోలీసు లకు పిర్యాదు ....**

**ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి సమీక్షించిన ఎయిర్ పోర్ట్ పోలీసు లు ....**



విశాఖపట్నం : వైసిపి మహిళ వార్డు అధ్యక్షరాలు ఇద్దరు వైసిపి సోషల్ మిడియా వ్యక్తులు తమ విధులకు ఆటంకం కల్పిస్తూ మాపై దాడిగి దిగుతున్నారంటూ జీవీఎంసీ 40 వార్డు వాలంటరీలు శనివారం ఉదయం ఎయిర్ పోర్ట్ జోన్ పోలీసు లకు పిర్యాదు చేసారు .

ఇందుకు సంబందించి బాధితులు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి . జీవీఎంసీ 40 వ వార్డు పరిది జ్యోతి నగర్ వార్డు కార్యలయం ప్రాంగణంలో వార్డు సి.ఈ .ఓ దొరబాబు నేత్రుత్వంలో శనివారం ఉదయం వార్డు కార్యలయంలో సమవేశం నిర్వహించారు .

ఈ క్రమంలో సమవేశం లో వైసీపి వార్డు మహిళ అధ్యక్షురాలు సుశీల వార్డు వాలంటరీ నీలిమ మద్య వాగ్వాదం చోటు చేసుకుంది . నిత్యం వార్డు వాలంటరీ సమవేశంలో తను వేధిస్తున్నారని దితో పాటుగా వైసీపి సోషల్ మీడియా ఇద్దరు వ్యక్తులు తన వ్యక్తి గత నంబరుకు ఫోన్ చేసి కార్యాలయానికి రావాలని వత్తిడి చేస్తున్నరని శ్రావణి పిర్యాదులో పేర్కొంది .

వైసిపి మహిళ వార్డు అధ్యక్షరాలు కుమార్తె దేవి కనుక మహ లక్ష్మి వార్డు వాలంటరీ గా ఎంపికై మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటికి వార్డు సమావే శాలకు హాజరు కావటం లేదని నిత్యం అధికారుల సమక్షంలో వాలంటరీ లకు సమావేశాలు నిర్వహిస్తు వుంటే సమవేశంలో మహిళ వార్డు అధ్యక్షరాలు వాలంటరీలపై పెత్తనం చెలాయిస్తుందని ఏవిషమై ఇప్పటికే జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ కు పిర్యాదు

చేసిన వారు స్పందించడం లేదని వార్డు వాలంటరీలు ఆరోపిస్తున్నారు . విశయం తెలుసుకున్న ఎయిర్ పోర్ట్ జోన్ ఎస్ .ఐ లు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు.

## నేటి తరానికి సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరం

### - లీడర్ దినపత్రిక సంపాదకులు రమణమూర్తి



గాజువాక: సాంకేతిక పరిజ్ఞానం నేటి తరానికి ఎంతో అవసరమని ప్రముఖ దినపత్రిక లీడర్ సంపాదకులు వి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. షీలానగర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఫోటాన్ విఆర్ ఎడ్యుకేషన్ సంస్థను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునికతను తెలియజేస్తూ నేటి పిల్లలకు దృశ్యరూపంలో పాఠ్యాంశాలు నేర్పడం చాలా గొప్ప విషయమని అన్నారు. చిన్నార్లుల్లో సాంకేతిక అంశాన్ని దృశ్యం ద్వారా పాఠ్యాంశాలు రూపంలో అందించడం చాలా అరుదు అని చెప్పారు. మనిషిలోని అవయవాల కదలిక వాటి పనితీరు మొదలగు ఇలా ప్రతీ అంశాన్ని పిల్లలకు తెలియజెప్పడం కోసం సంస్థను నెలకొల్పడం అభినందనీయమని అన్నారు.

ఇటువంటి సంస్థల వలన పిల్లలకు ఉజ్వల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ సూరిశెట్టి సూర్యప్రకాష్‌రావు, పొలమరశెట్టి రమణ, సూరిశెట్టి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 94వ జయంతి వేడుకలు



గాజువాక: భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్యసాయిబాబా 94వ జయంతి వేడుకలను సాయిబాబా భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతం వడ్లపూడి, అక్కిరెడ్డిపాలెం, గాజువాక, మల్కాపురం, శ్రీహరిపురం తదితర ప్రాంతాలలో బాబా జన్మదిన వేడుకలను పురష్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. అక్కిరెడ్డి పాలెం, గాజువాక ప్రాంతాలలో జరిగిన ఈ వేడుకలకు గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అంటూ మానవాళికి మంచిని పంచిన మహనీయుడు భగవాన్ పుట్టపర్తి సాయిబాబా అని అన్నారు. ప్రేమతత్వాన్ని అలవర్చుకోవాలని, ప్రతీ వ్యక్తిని ప్రేమగా చూడాలని, సేవతత్వంతో మెలగాలని సమాజానికి గొప్ప సందేశాన్ని అందించిన మహోన్నతుడు సాయిబాబా అని అన్నారు. ఎందరికో మార్గనిర్ధేశం చేసిన సాయి అడుగుజాడలలో నడవాలని, ఆయన తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సత్యసాయి బాబా భక్తులు ఆయన సన్మార్గంలో నడుస్తూ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా అర్బన్ విశాఖ మహిళా విభాగం ఉపాద్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, నూకరాజు, సాయిభక్తులు, భజనమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## నిరుద్యోగులకు వరం ఉపాధి జ్యోతి

జరిగిందన్నారు. ఈ రోజు వెనుక బడిన జిల్లాలో సైతం సుమారు 30 కంపెనీలు నరసన్నపేట వచ్చాయని, ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్గించడం జరుగుతున్నదని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలను ఆదుకోవడం జరుగుతుందని, నిజాయితీగా ఉద్యోగాలను అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల నియమించబడిన గ్రామ వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో సంధాన కర్తలుగా వుంటారని తెలిపారు. పారదర్శకంగా పాలన అందించడం జరుగుతున్నదన్నారు. యువత తమ అర్హతలను అనుసరించి వచ్చిన ఉద్యోగాలలో చేరాలన్నారు. పెద్ద పెద్ద పట్టణాలకు వెళ్ళడానికి వెనుకాడరాదన్నారు. నైపుణ్యాలను అభివ ృద్ధి పరచుకుని అభివ ృద్ధి సాధించలన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ధర్మాన క ృష్ణచైతన్య మాట్లాడుతూ, ఎంతో కష్టపడితే కాని పొందలేని ఉద్యోగాలను సునాయాసంగా ఈ జాబ్ మేళా ద్వారా కల్పించడం జరుగుతున్నదన్నారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపిక కాబడిన అభ్యర్ధులకు నియామక పత్రాలను అందచేసారు. ఉద్యోగకల్పనకు వచ్చిన వివిధ కంపెనీ ప్రతినిధులను జ్ఞాపిక, దుశ్శాలువతో సత్కరించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివ ృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎ.కళ్యాణ చక్రవర్తి, సీడాప్ మేనేజరు రామ్మోహన్ , స్కిల్ డెవలెప్ మెంట్ మేనేజరు గోవిందరావు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పరిమి రాజేశ్వరి, ఆరంగి మురళి, రాంబాబు, కళాశాల సిబ్బంది, ఎయిర్ టెల్, మెట్రో డ్రగ్స్, అమర్ రాజా గ్రూప్, అపోలో, లేంటెక్ ఫార్మా, జి 4 సెక్యూరిటీ సర్వీసెస్, అరబిందో ఫార్మా తదితర కంపెనీల హెచ్.ఆర్.లు, డిఆర్ డిఎ ఏ.పి.డి.లు, వ్యాఖ్యాత వావిల పల్లి జగన్నాధం నాయడు, తదితరులు హాజరైనారు.

## మహా సీఎంగా ఫడ్నవీస్

అన్నారు. మహారాష్ట్రకు స్థిరమైన ప్రభుత్వం కావాలని, కిచిడీ ప్రభుత్వం కాదు అని ఫడ్నవీస్ అన్నారు. ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా ప్రమాణ స్వీకారం తర్వాత మాట్లాడారు. ఫలితాలు వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ఏ పార్టీ స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయిందన్నారు. రైతుల సమస్యలపై మహారాష్ట్ర అనేక సమస్యలు ఎదుర్కొంటోందన్నారు. అందుకే స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమైనట్లు అజిత్ పవార్ చెప్పారు.

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

పేర్కొన్నారు. ప్రతి మనిషి సేవ, ప్రేమ భావనలను పెంపొందించుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలనేదే సత్యసాయి అభిమతమని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా నాకు మరింత ప్రజాసేవ చేసే అవకాశం ఇవ్వాలని సత్యసాయిని వేడుకున్నట్లు తెలిపారు.

## బీజేపీ వికృత క్రీడ ఆడుతోంది

ఈవీఎంలతో ఆట ముగించి.. కొత్త గేమ్ మొదలెట్టింది. మహారాష్ట్రలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్- ఎన్సీపీ, శివసేన చేస్తున్న ప్రయత్నాలకు బీజేపీ గండికొట్టింది. అనూహ్యంగా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో శివసేనకు షాక్ తగిలింది. తాజా పరిణామాలపై శివసేన, ఎన్సీపీలు శనివారం సంయుక్తంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా ఎన్సీపీ అధినేత శరద్ పవార్ మాట్లాడుతూ.. శివసేన- కాంగ్రెస్- ఎన్సీపీ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భావించామని తెలిపారు. తమ కూటమికి 170 మంది మద్దతు ఉందని, కొంత మంది స్వతంత్రులు కూడా ఉన్నారని తెలిపారు. బీజేపీకి మద్దతు అనేది అజిత్ పవార్ వ్యక్తిగత నిర్ణయమని.. ఆయన పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించారని పేర్కొన్నారు. ఆయన నిర్ణయంతో ఎన్సీపీలో ఎవరూ సంతోషంగా లేరని, నీతిమాలిన చర్యకు పాల్పడ్డారని శరద్ పవార్ మండిపడ్డారు. పార్టీ ఫిరాయిస్తే ఎమ్మెల్యే పదవి కోల్పోతారని ఆయనతో వెళ్లినవాళ్లు గుర్తుంచుకోవాలని పవార్ హెచ్చరించారు. అజిత్ వెంట వెళ్లినవారు 10 నుంచి 11 మంది ఉంటారని, వారిలో ముగ్గురు ప్రస్తుతం ఇక్కడే ఉన్నారని వివరించారు. నిజమైన ఎన్సీపీ కార్యకర్తలు, నేతలు ఎప్పుడూ బీజేపీతో చేతులు కలపరని శరద్ పవార్ స్పష్టంచేశారు. రాష్ట్రపతి పాలన రద్దు, రాజ్‌భవన్‌లో దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా ప్రమాణస్వీకారోత్సవం గురించి ఉదయం 6.30 తర్వాతే తనకు తెలిసిందని పవార్ వెల్లడించారు.

పాక్ జరిపిన సర్జికల్ స్ట్రైక్స్ తరహాలో మహారాష్ట్రలో చేశారంటూ ఉద్ధవ్ మండిపడ్డారు. గతంలో ఈవీఎంలతో ఆటాడిన బీజేపీ.. తాజాగా కొత్త ఎత్తుగడలకు తెరతీసిందని విమర్శించారు. మహారాష్ట్రలో ఇప్పుడు ఎన్నికల అవసరం లేదని తన అభిప్రాయమని అన్నారు. వెనుక నుంచి దాడిచేసి ద్రోహం చేసినప్పుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఏమి చేశాడో అందరికీ తెలుసంటూ బీజేపీకి పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు.

## రైతుకు గిట్టుబాటు ధర కల్పించింది వైకాపా ప్రభుత్వమే

మంది రైతులను ఆదుకున్నామని పేర్కొన్నారు. కొమడవోలు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 5 లక్షల రూపాయల నిధులు ఇస్తామని ప్రకటించారు. గత టీడీపీ ప్రభుత్వం రైతులను దగా చేసిందని ఆరోపించారు. రైతలను ఎన్నికలకు వాడుకుని వారికి మొండిచేయి చూపిన ఘనుడు చంద్రబాబు అని విమర్శించారు.

## రైతులకు అండగా అనేక పథకాలు

నాయకుడు చేయని అభివ ృద్ధి పనులు సిఎం జగన్ చేస్తున్నట్లు తెలిపారు. విద్యావంతుడైన ఎమ్మెల్యే అమర్ ఆధ్వర్యంలో అనకాపల్లి మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఎమ్మెల్యే గొల్లబాబు , కరణం ధర్మశ్రీ , పెట్ల ఉమాశంకర్, విఎంఆర్డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ , రాష్ట్ర కార్యదర్శి దాడి వీరభద్రరావు, వైకాపా పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం అవినీతికి తావివ్వకుండా ప్రజల సంక్షేమ పథకాలను నిర్వహించడానికి మొగ్గు చూపుతుందన్నారు. గత పాలకుల హయాంలో అవినీతి విచ్చలవిడిగా జరిగిందన్నారు. కార్యకర్తలు నాయకులు సమిష్టిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో హవా కొనసాగించాలని సూచించారు. పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీ రామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ విష్ణుమూర్తి , ఆళ్ల నాగేశ్వరరావు, గొర్లి సూరిబాబు, పలకా రవి, పలకా రాము, జాజుల రమేష్, జగన్మోహన్, భీశెట్టి జగన్, గైపూరి రాజు, నారపిన్ని చంద్రశేఖర్ ,సకలా గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

**పరిశోధన ఫలితాలను రైతులకు చేరవేయాలి**

స్దానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో శనివారం కిసాన్ మేళా జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కురసాల కన్నబాబు హాజరయ్యారు. ఈసందర్బంగా కిసాన్ మేళాను ఉద్దేశించి ప్రసంగించారు. శాస్త్రవేత్తలు రైతులకు అవసరమైన పరిశోధనా ఫలితాలను ఎప్పటికప్పుడు అందించాలన్నారు. రైతుల శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతులకు రైతు భరోసా కల్పించి, ఇచ్చిన మాట ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిలబెట్టుకున్నారని చెప్పారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి అందించేందుకు శాస్త్ర వేత్తలు కృషి చేయాలన్నారు. అలాగే మాజీ మంఅరతి దాడి వీరభద్రరావు ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు, పార్లమెంట్ సభ్యురాలు కాంట్రేగుల సత్యవతి నర్సీపట్నం అనకాపల్లి శాసన సభ్యులు ఉమాశంకర్ గణేష్, గుడివాడ అమర్‌నాధ్ ఏడిఆర్ జమున, శాస్త్రవేత్తలు రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ముందుగా రైతులకు అవసరమైన యంత్రాల ప్రదర్శనను తిలకించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు అడిగిన ప్రశ్నలకు సమాదానాలను అందజేసారు.

## అనుమానాస్పద స్థితిలో మృతదేహం

పెందుర్తి: చిన్నముసిడివాడ సమీపంలో సుజాతనగర్‌లో పురుషుని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. దీనిపై విచారణ చేయగా మృతుడు విశాఖ నగరంలోని మాధవధార ప్రాంతానికి చెందిన నంబాల సతీష్ (38)గా గుర్తించారు. సతీష్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటాడు. ఇతనికి వివాహమైంది. ఒక బాబు కూడా ఉన్నాడు! సతీష్‌కు సుజాతనగర్‌లో సొంత ఇల్లు ఉంది. ఈ ఇంటికి అతను అప్పుడప్పుడు వచ్చి వెళుతుంటాడు. దీనిలో భాగంగా సతీష్ ఈనెల 18న మాధవధార నుంచి సుజాత నగర్ వచ్చాడు. ఆ తర్వాత శనివారం ఉదయం చాలా దుర్వాసన రావడంతో స్థానికులు పెందుర్తి పోలీసులకు సమాచారమందించారు. సెల్ ఫోను, ఐడి కార్డులో ఆధారంగా పోలీసులు ఈ మృతదేహం సతీష్‌దిగా గుర్తించారు. మృతుని సమీపంలో మద్యం సీసాలు కూడా ఉన్నాయి. మృతుడు తోటి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కలిసి మద్యం సేవించి ఏమైనా గొడవ పడ్డారా? లేదా



సతీష్ ఎవరైనా హత్య చేశారా? అనే విషయంపై పోలీసులు దర్యాప్తు కొనసాగుతోంది.

# ఘనంగా అభయాంజనేయస్వామి ఆలయ 7వ వార్షికోత్సవం



చోడవరం: మండలంలోని నర్సాపురం గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయ 7వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా ఆంజనేయస్వామికి తమల పాకులు, సింధూరం, నిమ్మకాయలతో విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్నదానం నిర్వహించారు. గ్రామస్తులతో పాటు, పరిసరగ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ గణేష్ గాయత్రీ బ్రాహ్మణ సంఘం కార్తీక వనసమారాధన

చోడవరం: మండలంలోని లక్ష్మీపురం రోడ్డులో ఫారెస్ట్ వెదురుడిపో జనపరెడ్డి వారి మామిడి తోటలో చోడవరం శ్రీ గణేష్ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘంకార్తీక వనసమారాధన నేడు(ఆదివారం) నిర్వహిస్తున్నట్లు వనసమారాధన ఆహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు. బ్రాహ్మణ ప్రముఖుల సహాయ సహకారాలతో జరిగే ఈ కార్యక్రమంలో చోడవరం పట్టణ, సమీప గ్రామాలలోనిబ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొనాలని కోరారు.ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలతో జరిగే ఈ వనసమారాధనలో పాల్గొనాలని ట్రస్ట్ అధ్యక్షులు మంథాగౌరీశంకర్, కందర్ప రమేష్ తెలిపారు.

# ఏవిఎన్ కళాశాలలో ప్రారంభమైన జాతీయ సదస్సు




విశాఖ సిటీ: స్థానిక 159 సంవత్సరాల చరిత్ర కలిగిన మిస్సెస్ ఏవిఎన్ కళాశాలలో విపత్తు నిర్వహణ - శాస్త్రీయత అనే అంశంపై ఈరోజు యూజీసీ జాతీయ సదస్సు ప్రారంభమైనది. ఈ సదస్సును విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ డిప్యూటీ చైర్మన్ పి ఎల్ హరనాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విపత్తులు మానవాళి పుట్టుకనుంచి ఉన్నాయని అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా విపత్తు లోకి వస్తుందని తెలియజేశారు. కృష్ణ యూనివర్సిటీ మాజీ కులపతి అయినా ఆచార్య ఎస్ రామకృష్ణారావు విశిష్ట అతిధిగా విచ్చేసి విపత్తు నివారణలో సైన్సు ప్రముఖ పాత్ర వహిస్తుందని తెలియజేశారు. హెచ్ పి సి ఎల్, ఫైవ్ అండ్ సేఫ్టీ విభాగానికి జనరల్ మేనేజర్ అయిన ఎన్ వి ఎస్ నాగేశ్వరావు మాట్లాడుతూ జాతీయ సదస్సు విద్యార్థులకు అద్భుత అవకాశం అని, వారు ఈ సదస్సులో నేర్చుకున్న విషయాలను భవిష్యత్తులో మానవాళికి ఉపయోగపడే విపత్తు నివారణ కు దోహదపడుతుందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డి విజయ ప్రకాష్ ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు సంబంధించిన సావనీర్ ను ముఖ్యఅతిథి పి ఎల్ హరినాథ్ విడుదల చేశారు. ఆచార్య ఎస్. శ్రీనివాస రావు కన్వీనర్ గాను, కెప్టెన్. ఆచార్య. రామకృష్ణ, డాక్టర్. సి. మమత, డాక్టర్. వీ వీ జే గోపాల్ కృష్ణ కో - కన్వీనర్ గాను వ్యవహరిస్తున్నారు. యు ఎస్ ఏ ఐ డి ప్రాజెక్ట్ సిటీ కోఆర్డినేటర్ ఎం శ్రీనివాస రాజమణి హాజరయ్యారు. ఇస్రో డిప్యూటీ డైరెక్టర్ అయినా డాక్టర్ పి వి చీ రావు ప్రముఖ ఉపన్యాసం ఇచ్చారు. ఈ సదస్సుకు 150 మంది వివిధ ప్రదేశాల నుంచి హాజరయ్యారు. అనంతరం విద్యార్థులతో ఏర్పడిన సంస్కృతిగా కార్యక్రమాలు అందరిని అలరించాయి.

# సాయి మార్గమొక్కటే శరణ్యం




విశాఖపట్నం: పట్టా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు అధ్యక్షుడు పట్టా రమేష్ బాబు ఆధ్వర్యంలో పాత సిబిఐ ఆఫీస్ దగ్గర జరిగిన భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి 94వ జయంత్యోత్సవాలకీ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మా తండ్రిగారైన స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ పార్లమెంట్ సభ్యులుగా 1989వ సంవత్సరంలో బాబావారిని దర్శించుకున్న తరువాత ఆయన మాకు చెప్పిన మాటలు "బాబా చిరునవ్వుతో సర్వం మర్చిపోతాం, ఆయన చూపే కరుణ, వాత్సల్యం ఎప్పటికి మర్చిపోలేం. ఈ పుణ్య భూమిపై పుట్టిన మహానుభావుడు.

దయానంద సరస్వతి, స్వామివివేకానంద తరువాత వారి పరంపర కొనసాగించిన మహోన్నత వ్యక్తి,

మానవులలో పుట్టిన సాక్షాత్తు దైవ స్వరూపుడు ఆయన. పేదలకు వైద్యాన్ని అత్యంత చేరువలోకి తీసుకునివచ్చి ఆరోజుల్లోనే సూపర్ స్పెషలిటీ హాస్పిటల్స్‌ను ఇటు పుట్టపర్తి లోను అటు వైట్ ఫీల్డ్ లోను నెలకొల్పిన వ్యక్తి, అలాగే అక్షరం ప్రపంచాన్నే జయిస్తుందని నమ్మి ఎన్నో విద్యాసంస్థలని నెలకొల్పి ఎందరికో విద్యాదానాన్ని చేసి అందరి హృదయాల్లో నిలచినవ్యక్తి. ప్రపంచములో ఉన్న ఎన్నో దేశాల అధ్యక్షులు, ప్రధానమంత్రులు ఆయనకి భక్తులు. వారందరిని అనంతపురం జిల్లాలోని మారుమూల పల్లె అయిన పుట్టపర్తికి రప్పించేవారంటే ఆయనలో ఉన్న దైవశక్తి ఏపాటిదో మనమందరం గ్రహించాలి. కరువు కాటకాలతో కొట్టుమిట్టాడుతున్న అనంతపురం జిల్లాకు తాగు నీరు అందించారు. మానవులలో ఉన్న ఈతి బాధలు, రుగ్మతలు, చెడు ఆలోచనలు, సమస్యలు అన్ని తొలగి సన్మార్గంలో ఉండాలంటే మన అందరికి సత్యసాయి మార్గమొక్కటే శరణ్యం.

# విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు, మీటర్ రీడర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎటిపి ఆపరేటర్లు, స్టోర్స్‌లో పనిచేస్తున్న హమాలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 28వ తేదీన ఛలో విజయవాడ నిర్వహిస్తున్నామని ఐక్యవేదిక ఛైర్మన్ ఎం.బాలకాశి తెలియజేసారు. ఉత్తరాంధ్ర విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సదస్సు జగదాంబ వద్దగల ఎన్‌పిఆర్ భవన్‌లో జరిగింది. ఈ సదస్సుకు ఐక్యవేదిక ఛైర్మన్ ఎం.బాలకాశి, కన్వీనర్ కె.నాగరాజులు హాజరయ్యారు.

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికులందర్నీ సంస్థలో విలీనం చేయాలని, ఫీస్‌రేట్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సదస్సులో తీర్మానించారు.

సిఐటియు నగర అధ్యక్షుడు ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ మీటర్‌రీడర్ల యొక్క సమస్యని ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు నవంబర్ 25, 26 తేదీల్లో 48 గంటల పాటు విజయవాడ ధర్నా చౌక్‌లో నిరాహార దీక్షలు చేయాలని, 27న రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల మీటర్ రీడర్లతో ఛలో విజయవాడ జరుగుతుందని, 28న రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్‌కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపులోకూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ సదస్సులో ఎపిఇపిడిసిఎల్ మీటర్ రీడర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి కె.శివారెడ్డి, అధ్యక్షులు ఎల్.రామకృష్ణ, విజయనగరం జిల్లా నాయకులు అప్పలసూరి, షిఫ్ట్ ఆపరేటర్స్ నాయకులు అచ్చెంనాయుడు, సెక్షన్ ఆపరేటర్స్ నాయకులు పరశురాం, స్టోర్స్ హమాలీల నాయకులు ప్రసాద్ మరియు షరీప్, తిరుపతిరావు, సురేంద్ర, శ్రీను, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ దళారి వ్యవస్థ రద్దు చేయాలి

## ఉల్లిపాయ ధర తగ్గించాలి




విశాఖ సిటీ: నిత్యవసర వస్తువుల ధరలు, ఉల్లిపాయ ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఎం జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణా మార్కెట్ వద్ద వినూత్న నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు వై.రాజు మాట్లాడుతూ పేదవాడికి ఉదయం గెంజన్నంలో నంజుకొనే ఉల్లిపాయ ధర ఆకాశంలో ఉందని, అయినా ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్టుందన్నారు. సన్మానాలు, ప్రచారాలు ఎంపిలు, ఎంఎల్ఏలను కొనుక్కునే పరిస్థితుల్లో ఉంటుంది తప్ప ప్రజల గోడు పట్టించుకోలేదన్నారు. సిపిఎం జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు, జోన్ కమిటీ సభ్యులు కె.వి.పి.చంద్రమౌళి మాట్లాడుతూ ఉల్లి, అల్లం, పప్పులు కూరగాయాల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని కృత్రిమకొరత సృష్టించి ప్రజల జేబులను ఖాళీచేస్తున్నరన్నారు.

ప్రభుత్వ కలుగచేసుకొని దళారీ వ్యవస్థను రద్దుచేసి, గోధాముల్లో వస్తువులు బయటకు తీసి ప్రజలకు తక్కువ ధరకు అందించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జగదాంబ జోన్ కమిటీ సభ్యులు కె.చంద్రశేఖర్, డి.అప్పలరాజు, కె.నర్సింగరావు, తాతారావు, వెంకటరావు, సన్యాసిరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి,శ్రద్దలతో కార్తీక దీపార్చన



చోడవరం: పట్టణంలోని స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవం దశమి, ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం రాత్రి దీపోత్సవం కార్యక్రమాన్ని అత్యంత భక్తి,శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్, అర్చకులు చలపతిరావు ఆధ్వర్యంలో గౌరీశ్వరస్వామికి విశేష పూజలు నిర్వహించి, అనంతరం ఆలయ ఆవరణలో 11 వేల జ్యోతులతో ఓంకారం, లింగాకృతులతో జ్యోతులను వెలిగించారు. వందలాది భక్తులు ఈ కార్తీక దీపోత్సవంలో పాల్గొన్నారు.

# వచ్చే నెల పాడేరులో అర్చక తర్ఫీదు కార్యక్రమ నిర్వహణ

- అర్చకులంతా తమ పేర్లు నమోదు చేసుకోవాలి
- అర్చక ట్రైనింగ్ అకాడమి, సంచాలకులు కామేశ్వరరావు



విశాఖపట్నం: వై.ఎస్.ఆర్ నవశకం కార్యక్రమంలో భాగంగా అర్చకులకు పెంపొందించే జీతభత్యాల కోసం దేవదాయ శాఖలో పనిచేస్తున్న అర్చకులందరూ తమ పేర్లను నమోదు చేయించుకోవాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అర్చక ట్రైనింగ్ అకాడమి, సంచాలకులు ఏ.వి.యం కామేశ్వరరావు (కృష్ణ శర్మ) పిలుపునిచ్చారు. విశాఖ జిల్లా పాడేరులో డిసెంబరు 3, 4, 5 తేదీలలో అర్చకులకు నిర్వహించే తర్ఫీదు కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించడానికి విశాఖ విచ్చేసిన ఆయన నగరంలో గల పలు దేవాలయాలను దర్శించారు.

ఈ సందర్భంగా ఆయన ఆయా దేవాలయాల అర్చకులతో పలు విషయాలు ముచ్చటించారు. ఎంతో కాలంగా ధూప దీప నైవేద్యాలకు నోచుకోక దీన స్థితిలో వున్న దేవాలయాలు, ఆయా దేవాలయాలలో దుర్భర జీవితం నడుపుతున్న అర్చకుల జీవితాలను మెరుగు పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించిందన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే 6709 దేవాలయాలను అందులో పనిచేస్తున్న అర్చకులను గుర్తించడం జరిగిందన్నారు. వీటిలో నమోదు కాని దేవాలయాలు, అర్చకులు ఎవరైనా వుంటే తక్షణం ఆయా గ్రామాలలో వున్న వాలంటీర్లు దేవదాయ శాఖ అభ్యర్థుల ద్వారా జిల్లా కలెక్టర్ల దృష్టికి దరఖాస్తుల రూపంలో తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా 6(ú) పరిధిలోకి రావలసిన దేవాలయాలు వుంటే పరిశీలనకు తేవాలని విజ్ఞప్తి చేశారు.

వై.ఎస్.ఆర్. ప్రభుత్వం అర్చకుల జీవితాలలో వెలుగులు నింపి ఆలయాల అభివృద్ధి కోసం చేస్తున్న నిరంతర ప్రయత్నం ఏ అర్చకుడూ మర్చిపోనంతగా వుందని ఆనందం వ్యక్తం చేశారు.

# క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం



విశాఖపట్నం: ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వున్న పొదుపు సంఘాలకు ఈ నెల 7 నుంచి 23 వరకు నగరంలో వున్న 60 క్లస్టర్ల పరిధిలో వున్న 15,000 మంది మహిళలకు రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ పైన అవగాహన కల్పించారు. దీనికి మహాత్మా గాంధీ కాన్సర్ హాస్పిటల్ డాక్టర్లు డా. పి.మాధురి, డా. అనిత తో హెల్త్ అసోసియేట్లు మరియు ఎంపిక చేసిన పొదుపు సంఘాల సభ్యులు 35 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ అనంతరం వీరు ఇద్దరు టీంగా ఏర్పడి 18 టీంలు 15 రోజుల పాటు ఈ అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో లక్షణాలను ఫోటోల ద్వారా చూపించడం, స్వీయ పరీక్ష చేసుకోవడం, అనుమానం వున్న వారిని ఆసుపత్రి కి రిఫర్ చేయడం జరిగింది. మహాత్మా గాంధీ కాన్సర్ హాస్పిటల్, హోమీ బాబా కాన్సర్ హాస్పిటల్, వికాస తరంగిణి, రోటరీ రౌండ్ టేబుల్ సంస్థలు క్యాంపులు నిర్వహణకు సహకారం అందిస్తున్నాయి. పొదుపు సంఘాల సమాఖ్యలు వైశాఖి కలంజియ సొసైటీ, శాంతినగర్ కలంజియ సమాఖ్య, కైలాసగిరి కలంజియ సమాఖ్య, మల్కాపురం కలంజియ సమాఖ్య, సాగర తీర కలంజియ సమాఖ్య, విశాఖ మత్స్యకారుల కలంజియ సమాఖ్యలలో జరిగింది. హెల్త్ కోఆర్డినేటర్ పి.సి.హెచ్. కోటేశ్వరరావు మరియు సమాఖ్య ఆరోగ్య సిబ్బంది ధనలక్ష్మి, పూర్ణ, సుశీల, అరుణ, అరుణ కుమారి, విజయ, దేవి ట్రైనర్స్ పద్మ, భాగ్య, రాజేశ్వరి, కృప, అమ్మాజీ, యస్మిన్, భాగ్యలక్ష్మి, జ్యోతి, లక్ష్మి మొ,, వారు పాల్గొన్నారు.

# కీ.శే. శేషగిరిరావు సేవలు మరువలేనివి



గాజువాక: కాపు సంక్షేమ సంఘం అభివృద్ధికి కాపునేత స్వర్గీయ మండలి శేషగిరిరావు చేసిన సేవలు చిరస్మరణీయమని గాజువాక మొదటి ఎమ్మెల్యే, సౌత్ కెటిబి బెల్ట్ గౌరవ అధ్యక్షులు చింతలపూడి వెంకట్రామయ్య అన్నారు. శనివారం కర్ణవానిపాలెం శ్రీకృష్ణదేవరాయ కళ్యాణమండపంలో సౌత్ కెటిబి నాయకుల ఆధ్వర్యంలో మండలి శేషగిరిరావు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతలపూడి వెంకట్రామయ్య హాజరై శేషగిరిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ విందుల రమణ, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కరణంరెడ్డి నరశింగరావు, సెక్రటరీ బీర వరహాలరావు, ట్రస్టీలు నీరుకొండ రామచంద్రరావు, సోమన్న అన్నవరం, నగిరెడ్డి విజయకుమార్, గంధం వెంకటరావు కాపు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్ ఆఫ్ లివింగ్ ద్వారా 108 సూర్య నమస్కారాలు



ఆరిలోవ: హిందుస్థాన్ పెట్రోలియం వారిచే నిర్వహింపబడుతున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్‌లో శనివారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సౌజన్యంతో 200 మంది యువత 108 పర్యాయాలు సూర్యనమస్కారములు చేశారు. భారత నిర్మాణ ప్రణాళికలో భాగంగా ఈ సంస్థ వ్యక్తి వికాసం ద్వారా జాతీయ వికాసం అనే నినాదంతో చేస్తున్న పలు కార్యక్రమాలలో ఇది ఒకటని రాష్ట్ర సమన్వయకర్త తుమరాడ అరుణ కుమారి అన్నారు.

అరోగ్యము, యోగా, ధ్యానము, ఆయుర్వేదము, వ్యసన విముఖత, పరిశుభ్రత, నదుల పునరుజ్జీవనం, మొక్కలు పెంచడం, విద్య, నైపుణ్యత, మహిళా సాధికారికత, గ్రామీణ విద్యుదీకరణ, మానవీయ విలువలు, భిన్నత్వంలో ఏకత్వం లాంటి సమాజహిత కార్యక్రమాల ద్వారా నూతన భారత నిర్మాణం సాధ్యమని, సమున్నతమైన భారత సంస్కృతిని పెంపొందించడంలో యువత పాత్ర కీలకమని వక్తలు నరసింహ దాసు, పల్లి శ్రీనివాస్, ప్రమోద్, గంగాధర్ అన్నారు. 108 సూర్యనమస్కారాలు వేయడం వలన ఒక్కొక్కరు 1296 భంగిమలు మార్చారని, దీనితో శరీర పటుత్వం, మానసిక ధృఢత్వం పెరుగుతాయని మేనేజర్ కిరణ్ కుమార్ అభినందించారు. మరో 200 మంది విద్యార్థులు, అధ్యాపకులు కార్యక్రమాన్ని తిలకించారు.

# 47వ వార్డులో ఇంటింట సర్వే చేపట్టిన వాలంటీర్లు

సింథియా/ములగాడ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవశకం కార్యక్రమంలో భాగంగా జీవీయంసీ 47వ వార్డు మాజీ సైనికులు కాలనీ లో సి.ఓ మహాదేవి ఆధ్వర్యంలో వార్డు వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి సర్వే నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని వైకాపా జిల్లా నాయకులు పొట్టిమూర్తి ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందేవిధంగా నవశకం కార్యక్రమంలో భాగంగా నిజనిర్దారణతో ఆన్‌లైన్ చేయు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. దీనిద్వారా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు నేరుగా అందుతాయని అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలతో ముందుకుపోతున్నారని, రానున్న కాలంలో ఏపీ దేశానికే ఆదర్శంగా నిలబడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో గాలిసన్యాసిరావు, సూర్యనారాయణ, సంపత్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరంలో నాలుగు పూరిళ్లు దగ్ధం

## - సుమారు 12 లక్షల రూపాయలు ఆస్థి నష్టము

అన్నవరం.... తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం గ్రామం స్దానిక రిజర్వ్ చెరువు గట్టు వద్ద 4 నివాస తాటిపాకలు దగ్ధం.శనివారం సాయంత్రం 4.45 నిమిషాల ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది.ఎగిసిపడుతున్న అగ్ని కెరటాలు. యం గుప్పిట్లో పరిసర ప్రాంతనివాసస్థులు.తుని ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చినా రాలేదని గ్రామస్తులు ఆగ్రహం.చివరకు అగ్నిమాపక సిబ్బంది రావడంతో మంటలను ఆర్పారు. ఘటనా స్దలానికి రెవిన్యూ సిబ్బంది, స్దానిక పోలీసు సిబ్బంది.

స్దానిక వైయస్ఆర్ నాయకులు శెట్టిబత్తుల.కుమార్ రాజా తదితరులు వచ్చారు.ఈ సంఘటనలో సుమారు 12 లక్షలు రూపాయలు వరకు నష్టము వాటిల్లినట్లు భాదితులు తెలిపారు.

## విజయభాను సంపాదకీయం

### పొగమంటకు కారణం !?

ఆస్ట్రేలియాలో పొగమంటల తీవ్రతకు వాతావరణ మార్పునకు సంబంధం లేదంటూ ప్రధాని స్కాట్ మారిసన్ బుకాయించడం నయవంచనకు పరాకాష్ట. ఆస్ట్రేలియా కార్బన్ ఉద్గారాలకు పొగమంటల తీవ్రతకు సంబంధం ఉన్నదనడానికి శాస్త్రబద్ధమైన ఆధారం లేదని ఆయన వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉన్నది. నిజానికి ఫలానా కార్బన్ ఉద్గారమే ఫలానా మంటకు కారణమని చెప్ప డం కుదరదు. కానీ ప్రపంచవ్యాప్తంగా విధ్వంసకర అభివ ృద్ధి విధానాల వల్ల వాతావరణ మార్పు జరుగుతున్నది. భూగోళం వేడెక్కుతున్నది. తద్వారా వైపరీత్యాలు సంభవిస్తున్నాయి. ఇదేరీతిలో ఆస్ట్రేలియాలోని పొగమంటలు గతంలో కన్నా తీవ్రంగా మారడానికి, విస్తరించడానికి, ఎక్కువకా లం నిలువడానికి కారణం వాతావరణ మార్పే. తుఫానులు, వానలు, గాలులు, వరదలు, వేడి గాలులు మొదలైనవన్నీ గతంతో పోలిస్తే తీవ్రంగా, అనూహ్యంగా మారాయనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజల అనుభవంలోకి వచ్చింది. ఆస్ట్రేలియా పొగమంటలు కూడా సాధారణమైనవి కాదని, వైపరీత్యంగా మారిందని వాతావరణవేత్తలే అంటున్నారు. ఆస్ట్రేలియాలో కార్బన్ ఉద్గారాలే అక్కడి పొగమంటలకు కారణమా అని విడిగా ఆలోచించడం వితండవాదం. భూగోళమంతా సాగుతున్న విధ్వంసకర విధానాలను ఆస్ట్రేలియాలో కూడా అమలవుతున్నాయి. వాటి ఫలితాలను ఇతర దేశాల మాదిరిగానే ఆస్ట్రేలియా కూడా అనుభవిస్తున్నది. ఈ వైపరీత్యాలను అరికట్టవలసిన బాధ్యత ఇత రదేశాల మాదిరిగానే ఆస్ట్రేలియాపై కూడా ఉన్నది. ఆస్ట్రేలియా వంటి పెద్ద దేశానికి పాలకుడిగా ఉం డి, ప్రపంచవ్యాప్తంగా వేలాదిమంది శాస్త్రవేత్తలు కట్టగట్టుకొని చేస్తున్న హెచ్చరికలను పెడచెవిన పెట్టడం బాధ్యతారాహిత్యం. ప్రపంచవ్యాప్తంగా వెలువడుతున్న కార్బన్ ఉద్గారాలలో ఆస్ట్రేలియా వాటా 1.3 శాతం మాత్రమే అనేది ప్రధాని మారిసన్ వాదన. ఈ వాదన కూడా హేతుబద్ధమైనది కాదు. ఒక్కో దేశంలో ఉద్గారాలను అక్కడి జనాభా ప్రాతిపదికగా నిర్ధారించాలె. ఆస్ట్రేలియా జనాభా ప్రకారం ప్రపంచ సగటుతో లెక్కిస్తే 0.3 శాతమే ఉండాలె. దీనితోపాటు ఆస్ట్రేలియా ఎగుమతి చేస్తున్న బొగ్గు, చమురు, గ్యాస్ మూలంగా మరో 3.6 శాతం ఉద్గారాలకు కారణమవుతున్నాయి. ఈ విధంగా ఆస్ట్రేలియా దాదాపుగా ఐదు శాతం ఉద్గారాలకు కారణమవుతున్నది. జనాభా లెక్కన ఉద్గారాల ను లెక్కిస్తే అస్ట్రేలియా ప్రపంచంలోనే అతి పెద్ద దోషిగా నిలుస్తుంది. చైనా, అమెరికా, భారత్ కన్నా సగటు ఉద్గారాలలో ఆస్ట్రేలియాపై స్థానం లో ఉంటుంది. ప్రధాని మారిసన్ 2014లో జాతీయ కార్బన్ రుసుమును రద్దుచేయడం వల్ల ఏటా శిలాజ ఇంధన వినియోగం పెరుగుతున్న ది. ఆస్ట్రేలియాలో ఈ ఏడాది మొదట్లో సంభవించిన కరువు పరిస్థితులు ఆధునిక చరిత్రలోనే ఎన్నడూ కనిపించనివి. వేడి ఎండు పరిస్థితుల వల్ల దావానలాలు పెచ్చరిల్లుతాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. వాతావరణ మార్పు వల్ల దావానలాలు పెరిగితే, ఇవి మళ్ళా వాతావరణ మార్పుకు దోహదపడుతాయి. ఆస్ట్రేలియాలో పొద మంటలు ఏటా కనిపించేవే. కానీ ఈ సారి ఇంకా ముందే అంటుకున్నాయనీ, అవి మరింత విపరీతంగా మారాయని ఆస్ట్రేలియా వాతావరణ సంస్థ చెబుతున్నది. ఆస్ట్రేలియా లేబర్ పార్టీ ఆరోగ్య విభాగం ప్రతినిధి క్రిస్ బోవెన్ చేసిన హెచ్చరికలు ఈ సందర్భంగా గమనార్హమైనవి. ఆస్ట్రేలియాతో పాటు ప్రపంచదేశాలు వాతావరణ మార్పు వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ద ృషిసారించాలని ఆయ న సూచించారు. భూగోళం వేడెక్కిన కారణంగా వల్ల ఏటా రెండున్నర లక్షల మంది మరణిస్తారని ఆయన వివరించారు. వాతావరణ మార్పు అంటే మనం భూగోళం వేడెక్కడాన్ని మాత్రమే గుర్తిస్తున్నాం. కానీ వాతావరణ మండలాలు మారిపోవడం, భూసారం కోల్పోవడం, సముద్ర జలాల ఆమ్లీకరణ, పర్యావరణ వ్యవస్థలు కుప్పకూలడం, ఆహార సరఫరా, మన ఆర్థికవ్యవస్థ, భద్రత, ఆరోగ్యం తదితరం దెబ్బతినడం వంటివన్నీ గమనంలోకి తీసుకోవాలని ఆయన వివరించారు. ఒకప్పుడు రాజకీయ నాయకులు కార్యాచరణ ఎట్లా ఉన్నా మాటవరుసకన్నా వాస్తవాలను అంగీకరించేవారు. విలువలతో కూడిన రాజకీయాలకు బద్ధులైనట్టు కనిపించేవారు. వారి మాటల్లో కొన్ని ఆదర్శాలు దొర్లేవి, ఆ దిశగా కొంత ప్రయత్నమూ జరిగేది. కానీ ఇటీవలికాలంలో ప్రజలను ఉన్మాదంలో ముంచెత్తడం, హేతువిరుద్ధమైన వాదనలను నిర్లజ్జగా వినిపించడం, ప్రజా కంటక విధానాలను అనుసరిస్తూ అవే సరైనవని దబాయించడం అలవాటుగా చేసుకున్న రాజకీయ నాయకులు ప్రపంచవ్యాప్తంగా పుట్టుకొస్తున్నారు. ఆస్ట్రేలియా మొదలుకొని అమెరికా వరకు ఈ దేశాధినేతల శాస్త్రవేత్తల పరిశోధనలే అబద్ధాలంటారు. వాతావరణ మార్పు అనేది కూడా అబద్ధాలని అడ్డంగా వాదిస్తారు. వీరికి భూగోళంపై మానవ మనుగడతో నిమిత్తం లేదు. పర్యావరణాన్ని కాపాడటానికి ఇప్పటివరకు చేసిన చట్టాలన్ని వీరు మారుస్తున్నారు. కొల్లగొట్టే కార్పొరేట్ సంస్థలు తమ వ్యాపార లబ్ధి కోసం ప్రక ృతి విధ్వంసానికి పాల్పడేవిధంగా అనుమతులు ఇస్తున్నారు.

## ములగాడ రైతుబజార్‌లో కిలో రూ. 25కే ఉల్లిపాయలు



సింథియా/ములగాడ: ములగాడ రైతుబజార్‌లో ఉల్లిపాయలు కేజీ 25రుపాయలకే అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వైకాపా నేత పొట్టిమూర్తి తెలిపారు. శనివారం రైతుబజార్‌ను సందర్శించి ఉల్లి అమ్మకాలను దగ్గరుండి నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉల్లి ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో వినియోగదారులు అనేక ఇబ్బందుల పడుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రైతు బజార్లద్వారా కిలో 25రుపాయలకే ఉల్లిపాయలను అందుబాటులోనికి తీసుకొచ్చిందని అన్నారు. వినియోగదారులు ఇది గమనించి బయట మార్కెట్‌లో కాయకూరలు కొనవద్దని రైతుబజార్‌లలో అన్ని దొరుకుతాయని, రైతుబజార్‌లో అన్ని సరసమైన ధరలకు, నాణ్యమైన సరుకు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుబజార్‌లలో సరుకులు కొనడంవలన రైతులను ఆర్థికంగా ప్రోత్సహించడంతో పాటు మేలైన, తాజా సరుకులు పొందే అవకాశం ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు గాలి సన్యాసిరావు, సూర్యనారాయణ, సంపత్ ఎస్టేట్ ఆఫీసర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జాతీయస్థాయి ఫార్మసీ వక్తృత్వ పోటీలు




గాజువాక: విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ దువ్వాడ లో జాతీయ స్థాయి ఫార్మసీ వక్తృత్వ పోటీల సెమీ ఫైనల్ రౌండ్ అట్టహాసంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ పోటీలలో వివిధ రాష్ట్రాల నుంచి 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా.టి.వి.నారాయణ పాల్గొని మాట్లాడుతూ ఈ సెమీఫైనల్ పోటీలలో ఆరుగురు విద్యార్థులను ఎంపిక చేసి, డిసెంబర్ 20,21, 22న చైన్నైలో జరగబోయే ఇండియన్ ఫార్మస్యూటికల్ కాంగ్రేస్-2019లో జరుగు ఫైనల్ లో పాల్గొనే అవకాశం ఉంటుందని అన్నారు. అందులో విజేతకు ప్రైజ్‌మనీ తో పాటు ఫార్మాకంపెనీలో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందని అన్నారు. డా.రావు వడ్లమూడి మాట్లాడుతూ డా.దేవేందర్‌పాల్ వంటి మహనీయుల పేరుమీద ప్రతీ ఏడాది ఐ.పి.సిలో ఈ పోటీలను నిర్వహిస్తారని తెలిపారు. విజ్ఞాన్ సంస్థల అధినేత లావురత్తయ్య మాట్లాడుతూ వైద్యరంగంలో డాక్టర్స్, ఫార్మాసిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ఫార్మాసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల ప్రాముఖ్యతను, విజయాలను వివరించారు. అనంతరం విజ్ఞాన్ ఐ.పి.ఎ స్టూడెంట్ చాప్టర్‌ను ఆవిష్కరించారు. ముందుగా ఫార్మసీ విద్యార్థులు వివిధ రాష్ట్రాల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ కు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని తమ సందేశాలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐ.జె.పి.ఎస్.ఎడిటర్ జి.దివాకర్, ఐపిఏ ట్రెజరర్ టి.బి.నాయర్, సి.ఇ.సి మెంటర్స్ జి.విజయకుమార్, వెంకటరమణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌పిసియల్‌లో స్థానికులకు 75శాతం ఉపాధి కల్పించాలి



సింథియా/ములగాడ: హెచ్‌పిసియల్ విస్తరణ పనులలో స్థానికులకు 75శాతం ఉపాది కల్పించాలని, కార్మిక చట్టాలను అమలు పర్చాలని సిఐటియు నాయకులు యం.జగ్గునాయుడు డిమాండ్ చేసారు. శనివారం హెచ్‌పిసియల్ ఎటిపి కొత్త సైట్ వద్ద ఒప్పంద కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జగ్గునాయుడు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పరిశ్రమలలో స్థానికులకు 75శాతం ఉపాది కల్పించాలని చట్టంచేసిన అందుకు తగ్గట్టు హెచ్‌పిసియల్ అనుసరించడం లేదని మండిపడ్డారు. హెచ్‌పిసియల్ కు సంబందించిన బ్లాక్ ఆయిల్, వైట్ ఆయిల్, ఏటిపి, యారాడ పార్కు తదితర చోట వేలాది మంది కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారని వారికి కనీస సౌకర్యాలను కల్పించడంలో పూర్తిగా విఫలం అయ్యిందని మండిపడ్డారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, స్థానికులకు ఉపాది అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసారు, లేని యెడల పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ ధర్నాలో శ్రీను, నాయుడు, శివ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్ల నిబంధనలు సవరించాలి




విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన అక్రిడిటేషన్ 2020 నిబంధనలు సవరిం చాలని లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ప్రతినిధి సత్యన్నారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు జీవీఎంసీ గాంధీ విగ్రహం దరి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం తొలి మూడు సంతకాల్లో ఒకటి జర్నలిస్టుల సంక్షేమం కోసం చేయడం అభినంద నీయమని, అదే రీతిన వస్తున్న తెలుగు కొత్త సంవత్స రంలో పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు పంపిణీ చేసే సమయంలో జర్నలిస్టుల పెండింగ్ ఇళ్ల సమస్యలు పరిష్కరిస్తామని ఆశిస్తున్నామన్నారు. ఈ దశలో తాజాగా అక్రిడిటేషన్ 2020 కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనలు కొన్ని సవరించాల్సి ఉందన్నారు. ఇతర విభాగాలతో పోల్చితే మీడియా కేవలం సేవా భావంతోనే కొనసాగుతోందని, ఆదాయం కంటే ప్రజలకు మేలు చేయాలన్న భావం జర్నలిస్టుల్లో ఉంటోందన్నారు. ఈ దశలో జర్నలిస్టులుగా గుర్తిస్తూ ప్రభుత్వం ఇచ్చే ఏకైక అక్రిడిటేషన్ల మంజూరులో కొత్తగా నిర్ణయించిన నిబంధనలు కొంత ఇబ్బంది కరంగా ఉన్నాయన్నారు. అక్రిడిటేషన్లు మంజూరుకు జీఎస్టీ లైసెన్సు ఉండాలని, ఎంప్లాయిమెంట్ ఉండాలని, షెడ్యూల్ 'ఏ' లో పత్రికల సైజులకు సంబంధించి పేర్కొన్న నిబంధనలు చిన్న పత్రికల మనుగడకు భంగం కలిగించే రీతిన ఉన్నాయన్నారు. ఇప్పటికే రాజకీయాలకు అనుగుణంగా కొన్ని మీడియాలు మారిన దశలో చిన్న పత్రికల ఆవశ్యకత చాలా ఉందన్నారు. ఇలాంటి తరుణంలో సమాచార శాఖ విడుదల చేసిన అక్రిడిటేషన్ నిబంధనలు కొత్తగా విడుదల చేసిన నిబంధనలు సవరించాలని కోరారు. ఈ నిరసనకు పలు జర్నలిస్టు సంఘాలు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు పట్నా యక్, కె. చంద్రమోహన్, రాము, ఆర్. రామచంద్రరావు కె. రాము, కిల్లి ప్రకాష్, కోశాధికారి, తిర్లంగి హరి, మెట్ట కృష్ణారావు, గంట ప్రసాద్ మద్దతు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దవలేశ్వరరావు రవికుమార్, శ్రీహరి, చక్రవర్తి, అబ్బాస్, బానూజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మానవ వనరుల కొరత అధికంగా ఉంది

**ఆసుపత్రులలో నాడు-నేడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్రప్రభుత్వం**

**వైద్య వైద్య ఆరోగ్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గీతా ప్రసాద్ వెల్లడి**



నర్సీపట్నం : వైద్య ఆరోగ్య శాఖలో ప్రస్తుతం నాడు-నేడు అనే కార్యక్రమం పై క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన సమాచారం సేకరిస్తున్నామని వైద్య ఆరోగ్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గీతా ప్రసాద్ తెలిపారు . శనివారం జిల్లాలోని నక్కపల్లి, కోటవురట్ల, సీ హెచ్ సి తోపాటు నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో ఆమె బృందం పరిశీలన చేశారు. బృందానికి ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నీలవేణి, ఫిజిషియన్ డాక్టర్ నళినీ ప్రసాదు తదితరులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు ప్రతి వార్డులోని ఏ యే పరికరాలు అవసరం అనే దానిపై దృష్టి సారించి వివరాలు సేకరించారు .ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ను అక్కడ వినియోగిస్తున్న మందులను లేబర్ వార్డులో పరిస్థితులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ గౌతమి ని అడిగి అవసరాలను నమోదు చేసుకున్నారు . మార్చురీ దగ్గర వృధాగా ఉన్న భవనాలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నించే ప్రయత్నం చేస్తామన్నారు. డ్రగ్ స్టోర్ లో అవసరమైన వస్తువులను సమకూర్చేందుకు వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో లో జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ నాయక్, డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా క్వాలిటీ కంట్రోల్ కన్సల్టెంట్ శ్రీనివాస్, ఏ పీ యం ఎస్ ఐ డి సి ఈఈ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



*శెట్టి బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఓల్డ్ జైలు రోడ్, విశాఖపట్నం లో వున్న శ్రీ ఉమా రామలింశ్వరాలయం లో కార్తికమాసం సందర్భంగా శనివారం సాయంత్రం శివ పార్వతుల కళ్యాణం కనుల వైభవంగా జరిగినది అనంతరం అన్నసమారాధన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, దాతలు సాయి పూజా ఫౌండేషన్ 27వ వార్డు మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్ మరియు శెట్టి బలిజ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.*

## వీ-టీమ్ ఆధ్వర్యంలో కోటక్ వింటర్ కార్నివాల్ మహోత్సవాలు

- కుటుంబం విలువలు తెలియచెప్పడమే ప్రధాన ఉద్దేశ్యం
- చలికాలం అనేది చాలా ఆహ్లాదభరితం
- వీ టీమ్ చైర్మన్ వీరుమామ





వీ-టీమ్ ఆధ్వర్యంలో కోటక్ వింటర్ కార్నివాల్ మహోత్సవాలు ప్రారంభం .

- విశాఖ లో ఎక్కడైనా ఈ కార్నివాల్ చేపట్టాలంటే ఉచితంగా 9912999949 లో సంప్రదించవొచ్చు.

- కుటుంభం విలువలు తెలియచెప్పడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ఇది సరదా తో కూడిన కుటుంబ కార్యక్రమం. వీ టీమ్ చైర్మన్ వీరుమామ.

సంవత్సరం లో చలికాలం అనేది చాలా ఆహ్లాదభరితంగా ఉండే మాసం కావడం తో, ఒక సరికొత్త పంధా లో వింటర్ కార్నివాల్ పేరిట కుటుంభం సమేతంగా ఆనందించే విధంగా వీటీమ్ ఆధ్వర్యంలో వింటర్ కార్నివాల్ మహోత్సవాలను వీ టీమ్ చైర్మన్ వీరుమామ ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాఖలో ఉన్న గేటెడ్ కమ్యూనిటీస్, అలాగే పార్కులలో కుటుంబాలతో కలిసి ఆనందంగా గడుపుతూ ఉండేలా ఈ కార్యక్రమం రూపొందించారు. దానితో పాటుగా గృహిణులు మరియు విశ్రాంతి ఉద్యోగులు ఎలా కాలిగా ఉండకుండా పని చేస్తూ సంపాది చావొచ్చో తెలిపే విధంగా , అందరు ఉల్లాసభరితంగా ఉండాలనే ఆకాంక్ష తో ఈ కార్యక్రమం చేపడ్తున్నట్టు, ఇక్బాల్ తెలిపారు. ప్రశాంతి టీమ్ చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి, ఆట పాటలతో మురళీ నగర్ వైశాఖి పార్క్ హోరెత్తింది., కార్యక్రమానికి వ్యాఖ్యాతగా మమతా వ్యవహరించారు. అనంతరం భక్త మార్కండేయ ట్రస్ట్ నుండి సత్యనారాయణ బహుమతులు అందించి , పెద్దలను సన్మానించారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2560004

**LOSS OF PASSPORT**

I, DONKA MERI, W/O DONKA RAVIBABU, Residing at D.NO. 5-28, AMBEDKAR NAGAR, MALLAM, PITHAPURAM, MANDAL, EAST GODAVARI, AP hereby declare that my original Passport No.59285266 Issued on 9 APRIL, 2019 by Passport Office, Visakhapatnam, Valid upto:8th APRIL, 2029 while she was traveling from Mallam to Kakinada, East Godavari by motor cycle for Medical Tests, Kakinada, I tried my level to trace, but in vain. If any one found, please contact 8465876577.

**మీడియా ప్రతినిధులకు ఆహ్వానం**

పెద్దాపురం : ఈనెల 24న ఆదివారం సూర్యబలిజ సంక్షేమ సంఘం, పెద్దాపురం వారిచే తృతీయ కార్తీక వనసమారాధన శ్రీ బచ్చు గురుమూర్తి జ్ఞానమందిరం (కొత్తపేట), పెద్దాపురం నందు నిర్వహిస్తున్నాము. కావున మీడియా ప్రతినిధులందరూ రావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాము.

## కార్పొరేషన్ ఇంటర్వ్యూలు ప్రారంభం



కాట్రేనికోన : కాట్రేనికోన మండలంలో నిరుద్యోగులకు ప్రభుత్వం సబ్సిడీతో కలిపి ఇస్తున్న కార్పొరేషన్ ఋణాలు కు సంబంధించిన ఇంటర్వ్యూలు మొదలయ్యాయి.

చెయ్యేరు గ్రామంలో బ్యాంకు ఆఫ్ బరోడా కు ధరఖాస్తులు చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, ఒబిసి ఇబిసి అభ్య ర్ధులకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ అప్పారావు ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ ఇంటర్వ్యూలకు సదరు అన్ని కార్పొరేషన్ల్లా కలిపి 620 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 530 మంది మాత్రమే హాజరయ్యారు.

ఈ కార్య క్రమంలో బ్రాంచి మేనేజర్ రాజీవ్ కుమార్, ఎస్ వెంకట్రావు, వెంకటేశ్వరరావు, ఎంఈవో సీహెచ్ వి.వి.సత్యప్రసాద్, కోఆర్డినేటర్ నల్లా నరసింహ మూర్తి వాణిజ్య విభాగం ప్రతినిధి ఎన్.సూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో
## జెనరేట్ యువర్ బిజినస్ కార్యక్రమం



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ జోసెఫ్ కాలేజీ నందు మూడు రోజుల పాటు నిర్వహించిన జెనరేట్ యువర్ బిజినస్ (GYB) కార్యక్రమంలో మూడవరోజులో భాగంగా నైపుణాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి టి. చాముండేశ్వరావు పాల్గొన్నారు. ఈయన మాట్లాడుతూ వ్యాపార మెళుకువలు, వ్యాపారం ప్రారంభించే వాళ్ళకి ప్రభుత్వం అందిస్తున్న సహాయం తదితర విషయాల మీద అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు ధ్రువ పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ హేమ, డి.ఎ.రమణి, డా.అరుణాదేవి, ట్రైనర్స్ జ్యోత్స్న, రమేష్ పాల్గొన్నారు.

### వైయస్సార్ మత్స్యకార భరోసా
## లబ్ధిదారులకు అభయం

శ్రీకాకుళం : వైయస్సార్ మత్స్యకార భరోసా పథకంలో అర్హతలు ఉండి లబ్ధిపొందని మత్స్యకారులు ఆయా గ్రామా సచివాలయాల్లో నమోదు చేసుకున్నట్లు అయితే, ఆయా పథకాల నిభందనలును బట్టి జాబితాలో పొందుపరచిన లబ్దిదారులకు నగదును బదిలీ చేస్తారు. గ్రామ సచివాలయాలు, వార్డు వాలంటీర్లు దరఖాస్తు చేయడంలో లబ్దిదారులకు తోడ్పాటు అందిస్తారు. ప్రతి శుక్రవారం మరో నెలరోజులపాటు 'వైయస్సార్ మత్స్యకార భరోసా' క్రింద కొత్తగా ఎంపికైన లబ్దిదారులకు నగదు అందజేసే విధంగా చర్యలు తీసుకోవలసినదిగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి మత్స్యశాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్లకు ఆదేశించడమైనది.

## ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం



### శ్రీశ్రీశ్రీ రామచంద్రమ్మ అమ్మవారి ఉత్సవాలలో
## ఘనంగా అన్నసమారాధన



**ఎస్.రాయవరం : యలమంచిలి శ్రీశ్రీశ్రీ రామచంద్రమ్మ అమ్మవారికి అన్నసమారాధన ఉప్పులూరి కిరణ్ కుమార్ కుటుంబసభ్యుల చేతుల మీదుగా జరిపించారు.**

అచ్యుతాపురం : ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా ఉపాధ్యక్షురాలు వి శ్రీలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉపాధ్యా యుల సమస్యలపై యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు అధ్య క్షతన జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఏకోపాధ్యాయులు సెలవు పెట్టుకోవాడానికి ముందు ఆ పాఠశాలకు ఉపాధ్యా యులను ఏర్పాటు చేసుకోవాలని స్థానిక విద్యా శాఖాధికారి చెప్పడం సరైన విధానం కాదన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిస్కారానికై ప్రభుత్వానికి రాష్ట్ర నాయకుల ద్వారా నివేదిక

### బాక్సింగ్‌లో శ్రీ కాశ్యప్
## డిగ్రీ కళాశాల విద్యార్థి జయకేతనం



విశాఖపట్నం : 2019-20 ఆంధ్రాయూనివర్సిటి అద్వర్యంలో జరిగిన అంతర కళాశాలల బాక్సింగ్ పోటిల్లో విశాఖ నగరానికి చెందిన శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాల ద్వితీయ సంవత్సర బిబిఎ విద్యార్థి డివిఎస్ఎస్ శ్రీ చరణ్ పురుషుల వెల్ టర్ విభాగం యందు ప్రథమ బహుమతి గోల్డ్ మెడల్ మరియు ఈఎస్‌టి బాక్సర్ ని గెలుపొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ టి.అర్.ఎస్. వర్మ మాట్లడుతు మా కళాశాలలో విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం మరియు క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తామని తెలియజేశారు. ఆంధ్రాయూనివర్సిటి పరిధిలో శ్రీ చరణ్ బంగారు పతాకం సాధించడం ఎంతో అనందంగా ఉందని తెలియజేసినారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని అశాభావాన్ని వ్యక్తపరిచినారు. కళాశాల డైరక్టర్ ఎస్.ఎన్. మూర్తి మాట్లడుతు క్రీడలు యువతలో దేహదారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని, అంతే కాకుండా మా కళాశాలలో క్రీడలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా తెలియజేసినారు. బంగారు పతాకం సాధించినందుకు కళాశాల కరస్పాండెంట్ టి.అర్.ఎస్. వర్మ, డైరక్టర్ ఎస్.ఎన్. మూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు, కళాశాల ఫిజికల్ డైరక్టర్ ఎస్. శ్రీనివాసరావు మరియు అధ్యాపక సిబ్బంది చరణ్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## కోటమ్మతల్లి వనంలో వర్తక సంఘం వన మహోత్సవం

నాతవరం : శనివారం నాతవరం కోటమ్మతల్లి వనంలో వర్తక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నాతవరం వైసీపీ నాయకులు అంకంరెడ్డి జమీలు, సతీమణి నాతవరం మాజీ సర్పంచ్ పార్వతిలు హాజరయ్యారు.

వీరిని వర్తక సంఘం వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో వైసీపీ మండలాధ్యక్షులు శెట్టి నూక రాజు, నాయకులు పైల పోతురాజు, తాండవ రిజర్వాయర్ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ ఎంపిపి విజయ్‌కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కరక రాజు, నాతవరం వర్తక సంఘం అధ్యక్షులు టి.నాగేశ్వరరావు, వర్తక సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### 'స్ఫూర్తి' స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో
## ఉచిత హోమియో వైద్య సేవలు

విశాఖపట్నం : ఇప్పటికి గడిచిన 12 సం॥ములు నుండి 'స్ఫూర్తి' స్వచ్ఛంధ సేవాసంస్థ అందిస్తున్న ఉచిత వైద్య సేవలలో భాగంగా ఈనెల ఆఖరు ఆదివారం(నేడు) ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించెదరు. పెందుర్తి దగ్గరున్న 'సరిపల్లి' గ్రామంలో గల 'శ్రీ సాయి బాలాజీనగర్ లే అవుట్' గల 'స్ఫూర్తి సేవా సదన్' భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడును. ప్రముఖ వైద్యులు డా.బి.వి.భాస్కర్ (బిహెచ్ఎంఎస్) కెజిహెచ్ దగ్గరున్న చందన హోమియో క్లినిక్ నుండి వచ్చి పరీక్షలను నిర్వహించెదరు. డాక్టర్ సలహా మేరకు అందరికి ఉచితంగా మందులు 'స్ఫూర్తి' సేవా సంస్థవారు ఇచ్చెదరు. కావున ఈ సదవకాశమును అందరూ ఉపయోగించుకోవలసినదిగా కార్యనిర్వాహక ధర్మకర్త నీలి జగదీష్ తెలిపారు.

## పీలా వారి గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న ప్రముఖులు





అనకాపల్లి : పీలా వారి గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలలో భాగంగా శనివారం జరిగిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో అతిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ, శాసన మండలి సభ్యులు బుద్ద నాగజగదీష్ ఆదినారాయణ మహిళా కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్, వైసీపీ నాయకులు డాక్టర్ రామ్మూర్తి, తెలుగుదేశం నాయకులు మళ్ల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. ముందుగా వీరికి ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్సనం చేయించారు. వేదపండితులతో ఆశీర్వచనాలు అందజేసారు. తీర్ధ ప్రసాదాలు అందజేసారు. అనంతరం అన్నసమారాధన ప్రారంభించారు. సుమారు పది వేల మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా మహిళలే అన్నసమారాధన కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారితో పీలా వారి గౌరీ పరమేశ్వరుల ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

అధ్యక్షులు భీమరశెట్ట మహలక్ష్మినాయుడు, కార్యదర్శి బుద్ద శివ, శాశ్వత చైర్మన్ భీమరశెట్టి వరహా నూకరాజు, కోశాధికారి బుద్ద బల్లమ్మనాయుడు, కొణతాల కృష్ణ, భీమరశెట్టి శ్రీనివాసరావు, తదితరులు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈనెల 29న గౌరీ పరమేశ్వరుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లను ఈసందర్భంగా ప్రారంభించారు.

### నేడు విశాఖలో
## రన్ ఫర్ అంబేద్కర్ ర్యాలీ

ఎస్.రాయవరం: ఈనెల 24వతేదీన(నేడు) విశాఖలో జరిగిన రన్ ఫర్ అంబేద్కర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాయకరావుపేట నియోజకవర్గ అంబేద్కర్ యూత్ కమాండర్ భీమ్ సేన కార్యవర్గ సభ్యులు కంచె మధు ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరున నేడు ఆదివారం ఉదయం 6గంటలకు విశాఖ రామకృష్ణ బీచ్ నుంచి పెరియార్ విగ్రహం వరకు ర్యాలీ చేస్తామని తెలిపారు.

**సంస్థాగత ఎన్నికల్లో టీడీపీ విజయానికి వార్డు కమిటీలు పని చేయాలి**

నర్సీపట్నం : రానున్న సంస్థాగత ఎన్నికల్లో టీడీపీ విజయానికి వార్డు కమిటీలు కష్టపడి పని చేయాలని అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ అన్నారు. సంస్థాగత ఎన్నికల్లో భాగంగా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ వార్డు కమిటీలు ఏర్పాటుకు శనివారం ప్రారంభించారు.

### ప్రాంగణ ఎంపికలో
## అవంతీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపిక

భీమునిపట్నం: తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు కేప్ ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ శుక్రవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో కళాశాల ఇసిఇ విభాగంకు చెందిన చర్మిల ప్రాణి గ్రాహి అలాగే ఎలక్ట్రికల్ విభాగం కు చెందిన ప్రసన్న కుమారిలు ఎంపిక అయ్యారని ప్రాంగణ ఎంపిక విబాగపు అదికారి డాక్టర్ ఈ రంజిత్ కుమార్ తెలిపారు. ఎంపికయిన విద్యార్థు లను కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.గణేష్, జనరల్ సెక్రటరీ ఎం ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ ఐ.శ్రావణ కుమార్, డైరెక్టర్లు డాక్టర్ ఎ.చంద్రశేఖర్, ఎస్ రాఘవరావు, ఎ.ఐ. శ్రావణకుమార్‌లు అభినందించారు.

## మెగా వైద్య శిబిరం



భీమునిపట్నం : అవంతీ ఇన్స్టిట్యూట్ అఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల ఆద్వర్యంలో శనివారం 58వ జాతీయ ఫార్మసీ వార్షికోత్సవం సందర్భంగా రేగాని గూడెం, కుసులవాడ, పంచాయతీలలో మెగా ఉచిత వైద్య మరియ దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కెజిహెచ్ వైద్యులు డాక్టర్ గ్రేస్ డాక్టర్ రేణుక, మరియు దంత వైద్యులు డాక్టర్ లు గీత, శ్రీదర్ లు పాల్గొన్నారు. ఈ మెగా వైద్య శిబిరం లో మూడు వందల మంది కి చికిత్స నిర్వ హించి ఉచితం గా మందులు పంపిణి చేశారు.

ఈ కార్య క్రమంలో అవంతీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.బి.వి.రాజు, డైరెక్టర్లు చంద్రశేఖర్, రాఘవరావు, ఆనంద పురం పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలజలు పాల్గొన్నారు

### రఘు కాలేజ్ అఫ్ ఫార్మసీలో
## విద్యార్థుల అవగాహనా ర్యాలీ




భీమునిపట్నం : 58 వ జాతీయ ఫార్మసీ వారోత్స వాలలో బాగంగా రఘు ఫార్మసీ విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీ ని రఘు విద్యా సంస్థల చైర్మన్ రఘు కలిదిండి ప్రారంబించారు.

ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ పండా మందులు వాడకంలో ఫార్మసిస్ట యొక్క బాద్యత అని అంశం పై ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ ర్యాలీ లో బాగంగా క్యాన్సర్ ల పై ప్రజలకు కరపత్రం పంపిణి చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉపాద్యాయలు అదిక సంఖ్య లో పాల్గొన్నారు.





పెద్దాపురం పట్టణం నందు శనివారం శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవాలయంలో కార్తీక వన సమారాధనలో పాల్గొన్న నిమ్మకాయల చినరాజప్ప, శాసనసభ్యులు, ఈ సందర్భంగా భక్తులకు తులసి మరియు ఉసిరి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజాసూరిబాబు రాజు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ మంత్రి వెళ్ళంపల్లి శ్రీనివాసరావు

సింహాచలం: సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహ లక్ష్మీనా రసింహ స్వామివారిని దేవాదాయ ధర్మాదాయ మంత్రి వెళ్ళంపల్లి శ్రీనివాసరావు శనివారం దర్శించుకున్నారు. సింహగిరికి చేరుకున్న మంత్రికి అలయ ఈఓ ఎం.వెంకటేశ్వరరావు మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగా, అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా అంతరాలయంలో స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ కార్యనిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు.



## పరవాడ టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడుగా పి.యస్.నాయుడు



పరవాడ : తెలుగుదేశము పార్టి జాతీయ అద్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అదేశాలు ప్రకారము ప్రతిగ్రామాల్లో గ్రామకమిటి ఎన్నికలును చేపట్టుమనీ అదేశాలు జారీ చేశారు. దీంట్లో భాగంగా శనివారము మండలకేంద్రమైన పరవాడలో గల పైల సన్యాశిరావు మాష్టర్ స్వగ్రహంలో ఈఎన్నికలును నిర్వహించారు. ఈఎన్నికల్లో మండల తెలుగు దేశము పార్టి ప్రదాన కార్యదర్శీ పైల రామచంద్రరావు సోదరుడు పైల సన్యాశి నాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ గ్రామకమిటి ఎన్నికల్లో గ్రామ ప్రదానకార్యదర్శిగా చుక్కవెంకటరావు, ఉపాధ్యక్షుడుగా రెడ్డి అప్పలనాయుడు (చిన్నా),కార్యదర్శిలుగా అల్లంశివ, పైల సత్యనారాయణ,పరవాడ గ్రామం తెలుగు యువత అద్యక్షులుగా గండిమహేష్ ,ప్రదాన కార్యదర్శిగా అనిమిరెడ్డిశ్రీను, ఉపాద్యక్షుడుగా గోరుపూటివెంకటరావు, తెలుగురైతు అద్యక్షులుగా వర్రివెంకటసత్యహరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డి ఎర్రియుడు, ఉపాధ్యక్షులుగా పైల సింహచలం నాయుడును ఎన్నుకున్నారు. అనంతరము గ్రామ టీడీపీ అధ్యక్షులు పైల సన్యాశినాయుడు మాట్లడుతూ పార్టీ అభ్యున్నత కోసము కష్టించి పనిచేస్తాను అని, గ్రామంలో పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిసులు కృషి చేస్తాను అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, పైలసన్యాశిరావు మాష్టర్, మండల టీడీపీ అద్యక్షులు బొండా సన్నిదేముడు, మండల టీడీపీ ప్రదాన కార్యదర్శి పైల రామచంద్రరావు, బండారు సత్యనారాయణ, పైల బుజ్జి, రాజాన సత్యం, పైలసీతారామ్, పైల చిన అక్కునాయుడు, ఇందల కొండలరావు, చుక్కసన్యాశిరావు, ఈశ్వరరావు, గుడే శైలజ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రినగర్‌లో స్వచ్ఛభారత్

### పలు ప్రాంతాల్లో పర్యటన



యానాం : యానాం శివారు ప్రాంతమైన సావిత్రి నగర్ గ్రామంలోని శనివారం ఉదయం పరిపాలన అధికారి శివరాజ్ మీనా, మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజ, ఎస్పీ భక్తవత్సలం, ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు పాఠశాల ప్రాంగణంలో పరిచారు అదేవిధంగా పాఠశాలలోనే విద్యార్థులను వసతులపై ఆరా తీశారు ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి విద్యార్థులకు అన్ని వసతులు సక్రమంగా సకాలంలో అందాలని ఆదేశించారు అదేవిధంగా కోస్టల్ పోలీస్ స్టేషన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ తదితర ప్రాంతాలను పరిశీలించారు శివారు ప్రాంతమైన సావిత్రి నగర్ లోని ప్రజలకు ఏవిధమైన అంటు వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ఆరోగ్య శాఖ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో యానాం అసుపత్రి డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ ఈఈ రాందాస్ ఏఇ మేడిశెట్టి రామ లింగేశ్వరరావు (రాము) తదితరులు పాల్గొన్నారు.

## మీ కలల వివాహానికి వ్యక్తిగత రుణం

విశాఖపట్నం: జీవితంలో అతిపెద్ద సందర్భాలలో వివాహం ఒకటి. వాటిని ప్లాన్ చేయడం చాలా ఒత్తిడితో కూడుకున్నది. ప్రత్యేకించి ఉత్తమ వేదిక, కేటరింగ్, ఫొటోగ్రాఫర్స్, దుస్తులు, ఆభరణాలు, రిటర్న్ బహుమతులు కోసం ఎలా చెల్లించాలో తదితరం ఇందులో వుంటాయి. ఇటువంటి సందర్భాలలో బజాజ్ ఫిన్ సర్వే పెళ్ళికి వ్యక్తిగత రుణం అందిస్తోంది. రూ.25లక్షలు వరకు రుణం తీసుకోవటానికి అవకాశం వుంటుంది.

## గానామృతం పంచిన స్వర కళానిధి



విశాఖపట్నం : వీనులవిందైన గీతాలతో రసహృదయాలను మీటాయి. స్వరకళానిధి సాంస్కృతిక సంగీత సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ప్రేమసమాజం ఆడిటో రియంలో 'స్వప్నవేణువేదో.. సంగీతమాలపించె... శీర్షికతో నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది.

శ్రీ వాత్సవ చక్రవర్తి, కుమారి యమునా విహారి పాడిన స్వప్నవేణువేదో సంగీతమాలపించె, ఫణీంద్ర గిరిజా పాడిన 'అదేవింత నేను కోరుకున్నది', ఎం.ఎస్.మాధవ్, రమణి పాడిన 'తొలివలపు తొందరలు', ఎం.పండరీకుమార్, యమునా పాడిన 'అందాల సీమలో, మధు, గిరిజా పాడిన 'నీవేగ నాప్రాణం అంట', ఆంజనేయులు, గిరిజా పాడిన 'నీకోసం వెలసింది', గణరమేష్, ప్రసన్నవాణి పాడిన 'ఏదో తెలియని బంధమిది', సిహెచ్.వెంకటరావు, గిరిజా పాడిన 'తనివి తీరలేదే', సిహెచ్.కోటి, యమునా పాడిన 'మబ్బులు రెండు బేరీ అయితే', కె.కోటేశ్వరరావు, యమునా పాడిన 'చుక్కలతో చెప్పాలని', ఎన్.ధర్మరాజు, రమణి పాడిన 'రాసాను ప్రేమ లేఖలెన్నో', ఎం.రమణి పాడిన 'దూరానా నీలి మేఘాలు' వంటి గీతాలను అలపించి ప్రేక్షకులను మైమరపించారు. కీబోర్డుతో సోమేష్, తబలాపై రైల్వే ప్రసాద్, సిహెచ్.అప్పలరాజు (ఎ.యు), ప్యాడ్స్ పై బాబ్జీ, జాజ్ పై ఎస్. పైడిరాజు పాటకు తగ్గ వాయి ద్యాన్ని అందించగా కె.చంద్రశేఖర్ వ్యాఖ్యానం సంప్రదాయ బద్ధంగా హుందాగా ఉంది. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొణతాల రాజు, బొట్టా వేణు గోపాలరావు, దండు నాగేశ్వరరావు, గొలగాని అప్పారావు జ్యోతి ప్రజ్వలన చేసి, మాట్లాడుతూ వైజాగ్ మ్యూజిక్ డాన్ ఆర్కెస్ట్రా వ్యవస్థాపకులు, కీఎవశే!! విజయ్ లూథర్, సాయికుమార్ పోటోలకు దండలు వేసి నివాళులు అర్పించి వారి పేరుమీద 48వ కార్యక్రమం జరిపించడం కళాకారుల పట్ల వున్న గౌరవాన్ని గుర్తించడం అభినందనీయం. కళల్ని ప్రోత్సహించడం, కళాకారుల్ని గౌరవించడం మన సంస్కృతికి జీవం పోయడమేనని అన్నారు. కళలు మనిషిని ఉత్తేజ పరుస్తాయని, కళాకారుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానన్నారు. అంతరించిపోతున్న మన సంప్రదాయ కళల్ని పరిరక్షించవలసిన బాధ్యత కళాసంస్థలపై ఉందన్నారు.

# భక్తులు సంతోషమే సత్యసాయికు బహుమతి

- సుజాతనగర్‌లో ఘనంగా 94వ జన్మదిన వేడుకలు - పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన అధ్యాత్మిక కేంద్రం





విశాఖపట్నం : సత్యసాయిబాబా ఎప్పుడు తన భక్తుల సంతోషమే కోరుకుంటారని వారు ఇచ్చే అ సంతోషమే బహుమానము అని సుజాత నగర్ సత్యసాయి ఆనంద నిలయం గౌరవ అధ్యక్షులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు చెప్పారు. శనివారం ఇక్కడ సుజాత నగర్ సత్యసాయి ఆనంద నిలయంలో బాబా 94వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ సుజాతనగర్ సత్యసాయిబాబా అధ్యాత్మిక సేవా కేంద్రం చేస్తున్న సేవా కార్యక్రమాలు అత్యంత ప్రశంసనీయం అన్నారు. త్వరలో ఇది మరింత శక్తివంతమైన అధ్యాత్మిక కేంద్రంగా మారుతుందన్నారు. వేలాది మంది భక్తులు కలిగి వున్న సుజాత నగర్ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ప్రతి ఏటా క్రమం తప్పకుండా వృద్ధులకు అనాధలకు నిరుపేద విద్యార్థులకు అన్నదానం వస్త్రదానం తో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అందుకు అవసరమైన సంపూర్ణ సహాయసహకారాలు తమ వంతు అందిస్తామన్నారు. సత్యసాయి బాబా పుట్టినరోజు జయంతి వేడుకలను పురస్కరించుకొని పలువురు నిరుపేద కుట్టుమిషన్లు అనేక మందికి నిత్యావసర వస్తువుల పంపిణి చేయడం జరిగింది. అంతకుముందు తొలుత ప్రత్యేక అర్చనలు, పూజాది కార్యక్రమాలు చేపట్టారు. పలు రకాలతో కూడిన నైవైద్యాలను స్వామికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త భివికృష్ణారెడ్డి, సంస్థ ప్రతినిధులు జ్యోతి బుజ్జిబాబు, గోపి, బలరామ్, సీతారాంతో పాటు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

### చురుగ్గా వైయస్సార్

# నవశకం సర్వే ప్రారంభం

కోటవురట్ల : మండలంలో వైయస్సార్ నవశకం సర్వే ప్రారంభమైంది. లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ప్రారంభించింది. అర్హుల వివరాలను గ్రామస్థాయిలో వాలంటీర్లు సేకరిస్తున్నారు. దరఖాస్తులను పరిశీలించిన తర్వాత సోషల్ ఆడిట్ కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో జాబితాను ప్రదర్శిస్తారు. జాబిఆలో పేరు లేని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తారు. మండలంలో 24 పంచాయతీల్లో సర్వే ప్రారంభించినట్లు ఎంపిడిఒ సువర్ణరాజు తెలిపారు.

## దాతల సాయం విద్యార్థులకు ప్రోత్సహానిస్తుంది



అచ్యుతాపురం : దాతల సాయం విద్యార్థులకు ప్రోత్సహానిస్తుందని కొండకర్ల ఆదర్శ పాఠశాల ప్రధానోపాద్యాయులు రొంగలి రాంబాబు అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ పండిట్ కర్రి జోగి వెంకట నూకరాజు తన తల్లి చినతల్లి జ్ఞాపకార్థంగా ఆదర్శ పాఠశాలకు స్పోర్ట్స్ కిట్ ను అందజేశారు.

ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ పిల్లలకు సాయం చేయడంతో పాటు హిందీ పండిట్ కర్రి జోగి వెంకట నూకరాజు పిల్లలను ఆదర్శ పాఠశాలలో చేర్పించడం విశేషం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తురాయి సత్య నారాయణ, మారిశెట్టి వెంకటప్పా రావు, కొణతాల సోమశేఖర్, అద్దెపల్లి విజయ్ ఉన్నారు.

## ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయి జయంతి

భీమునిపట్నం : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 94వ జయంతి వేడుకలు స్థానిక శ్రీ సత్యసాయి మందిరం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతం, నగర సంకీర్తన, సామూహిక భగవన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య వ్రతం,మహానారాయణ సేవ,బాల వికాస్ ,పేదలకు వస్త్ర పంపిణి,అనంతరం స్వామి వారికి చందనోత్సవం, భజన కార్యక్రమం సాయంత్రం ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సాయి సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కల్యాణ మండపానికి శంకుస్థాపన

చీడికాడ : బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలో వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ప్రోత్సాహంతో తిరుమల తిరుపతి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖ డైరీ వారి భాగస్వామ్యంతో దాదాపు 50 లక్షల రూపాయలతో కల్యాణ మండపానికి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపానికి శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ధర్మకర్త సుగర్ ఫ్యాక్టరీ మాజీ ఛైర్మన్ దొండా కన్నబాబు, సిడిఎస్ఎక్స్ దొండా రాంబాబు, రమేష్, అచ్చెన్నాయుడు, వైఎస్సార్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ బాల భూషణ్ అవార్డు గ్రహీత వంశీకి అభినందనల వెల్లువ

కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట పట్టణం అయోధ్యరామాపురానికి చెందిన బాల గణితావధాని తోటకూర సాయి వంశీ జాతీయ స్థాయి భారత్ బాల భూషణ్ అవార్డు అందుకున్నారు.వివిధ రంగాలలో ప్రతిభ చూపిన చిన్నారులకు అందించే ఈ అవార్డును గణితంలో అవధాన ప్రక్రియలో వంశీ చూపే ప్రతిభకు ఆధారంగా ఎంపిక చేసినట్లు అవార్డు కమిటీ తెలిపింది. అవార్డు కార్యక్రమంలో సైతం అధికారులు,నిర్వాహకులు అడిగిన క్యూబ్ రూట్, డేట్ ఆఫ్ బర్త్ తదితర ప్రశ్నలకు క్షణాలలో జవాబులు చెప్పి అబ్బురపరిచిన వంశి పలువురు అడిగిన జన్మదిన తేదీలకుసరైన వారాల పేర్లను తెలుపుతూ సభికులను ఆనందాశ్చర్యాలలో ఉంచారు.ఆదిత్యలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బాలగణితావధాని తోటకూర వెంకట శివసూర్య సాయి వంశి "భారత్ బాల భూషణ్"జాతీయ అవార్డును భారత్ టాలెంట్స్ అసోసియేషన్ ప్రతినిధి శ్యామ్ జాదూగర్ నుండి అందుకున్నాడు.ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండలం ఎం.డి.ఓ,ఎన్.బుజ్జి, ఎం.ఈ.ఓ,పి. వరప్రసాదరావు, ఎం.ఆర్.ఓ,ఎం.రామకృష్ణ, ఎస్.ఐ.జి.నరేష్ లుపాల్గొన్నారు.అవార్డు గ్రహీత సాయి వంశీ తండ్రి తోటకూర గంగాధర్ ఆదిత్య విద్యాసంస్థలలో ఉద్యోగి కాగా తల్లి దుర్గా లక్ష్మి గృహిణి,ప్రస్తుతం కాకినాడ గంగరాజు నగర్ నందు గల ఆదిత్య కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుచున్న"సాయి వంశీ" భారత్ బాల భూషణ్ అవార్డు అందుకున్న సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి, వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, కార్యదర్శి కృష్ణ దీపక్ రెడ్డి, విద్యాసంస్థల డైరెక్టర్స్ శృతిరెడ్డి, డా.సుగుణారెడ్డి, ప్రిన్సిపాల్ మొయినా మేడం,పెద్దాపురం వైఎస్సార్ సీపీకో.ఆర్డినేటర్ దవులూరి దొరబాబు,రాష్ట్ర కార్మిక సంఘ నాయకులు దవులూరి సుబ్బారావు,గణితావధాని తోటకూర సాయి రామకృష్ణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



# నూతన కార్యవర్గం

భీమునిపట్నం : చిట్టి వలస సి ఐ టి యు కార్యాలయం లో శనివారం యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి అనకాపల్లి పైడి రాజు అధ్యక్షతన భీమిలి మండల యు టి ఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. గౌరవ అధ్యక్షు డు గా జి సత్యనారాయణ, అధ్యక్షుడు గా ఎం. అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి ఎ ల్ ఎ. శ్రీనివాసరావు, కోశాధికారి కె.ఈశ్వరరావు, మ హిళా విభాగం కార్యదర్శి సి హెచ్ రాణీ కుమారి లు ఎంపిక య్యారు.



**అచ్యుతాపురం : స్థానిక సెజ్ లో గల బ్రాండిక్స్ పరిశ్రమను భారత ప్రభుత్వ పరిశ్రమల జాయింట్ సెక్రెటరీ సుమితా దావ్రా శనివారం సందర్శించారు . ఆమె తో పాటు బ్రాండిక్స్ భారత బాగస్వామి దొరస్వామి , డి ఐ సి జీఎం రామరాజు , ఏపీఐఐసీ జెడ్ ఎం నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.**

## పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట



కాకినాడ : ప్రేమవివాహం చేసుకున్న తమకు రక్షణ కల్పించాలని కోరుతూ పోలీసులను ఆశ్రయించారు.ఈ మేరకు కాకినాడ డిఎస్పీకి వినతిపత్రం అందజేశారు.కాకినాడ అన్నమ్మ గాటి ప్రాంతానికి చెందిన ఓలేటి గౌరీశంకర్,పల్లం మండలం బలుసుతిప్ప గ్రామానికి చెందిన తిరుమాని వీరవేణి గత మూడు సంవత్సరాలుగా ప్రేమించుకొంటున్నా వీరు ఈనెల 20న స్థానిక టిఎస్ ఎమ్ చర్చిలో వివాహం చేసుకున్నామన్నారు.తమ కుటుంబ పెద్దలుఈ వివాహానికి అంగీకరించక పోవడంతో శనివారం వారు పోలీసులను ఆశ్రయించి తమ కుటుంబ సభ్యులు, బంధువుల నుండి ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని కోరారు.

## గ్రామం నడిబొడ్డున స్మశానవాటి ఏర్పాటుపై నిరసన

కాకినాడ / పెదపూడి: గ్రామం నడిబొడ్డున స్మశానవాటిక ఏలా ఎలా ఏర్పాటు చేస్తారంటూ అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం రామేశ్వరం గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గ్రామం నడిబొడ్డున స్మశానం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున మహిళలు నిరసనకు దిగారు.జనావాసా మధ్య స్మశానమా అంటూ మండిపడుతున్నారు. గ్రామంలో ఇప్పటికే మూడు స్మశానవాటికలు ఉంటే మరొకటి ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు.స్థానిక ఎమ్మెల్యే వద్దని చెబుతున్నప్పటికీ కొంతమంది గ్రామస్తులు స్మశానం ఏర్పాటు చేయడానికి పూనుకున్నారని మండిపడుతున్నారు.ఇక్కడ అసలు స్మశానం అవసరం లేదని గృహాలకి 100 మీటర్ల దూరంలో స్మశానం కట్టడం మాకు ఇష్టం లేదని మా గ్రామస్తులు ఇక్కడ స్మశానం కట్టవద్దని అడ్డుకున్న కొందరు రాజకీయ అండదండలతో ఇక్కడ స్మశానం ఏర్పాటు చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కలిసి మా బాధ చెప్పుకున్న ఫలితం లేదని గ్రామస్తులు ఎంత వద్దన్నా అధికారపార్టీ అండదండలు చూసుకుని స్మశానం నిర్మిస్తున్నారని ,ఈ స్మశానం కడితే మేమందరం కలిసి పడగొట్టేస్తామని, లేదంటే ఏ మందో తాగి చనిపోతామని హెచ్చరించారు.దీనిపై ఉన్నత అధికారులు స్పందించి తక్షణమే స్మశానం ఏర్పాటు నిలిపి వేయాలని రామేశ్వరం గ్రామస్తులు కోరుతున్నారు.

# చిన్నారుల ప్రతిభ అభినందనీయం ఎమ్‌పిడిఓ నాతి బుజ్జి



రావులపాలెం : చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడం అభినందనీయమని ఎమ్‌పిడిఓ నాతి బుజ్జి అన్నారు. శనివారం ఆత్రేయపురం మండలం, ర్యాలిలో భారత్ టాలెంట్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో 3వ జాతీయ భారత్ టాలెంట్స్ చిల్డ్రన్స్ ఫెస్ట్ 2019 చిన్నారుల ప్రతిభా పోటీల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా మండల విద్యాశాఖాధికారి వి. వర ప్రసాద్ రావు, మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్‌పిడిఓ మాట్లాడుతూ నేటి చిన్నిరులే మన దేశానికి పట్టకొమ్మలని, చిన్నారుల ప్రతిభను ప్రోత్సహించడం అభినందనీయమని సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా 25 మంది చిన్నారులు పాల్గొని విశేష ప్రతిభ కనబర్చి, నేటి సమాజానికి చైతన్యం కలిగించేలా మంచి మెసేజ్‌లను అందించారు. నెహ్రూ వేషధారణల్లో చిన్నారులు ఆకట్టుకున్నారు. ప్లాస్టిక్‌ను వాడవద్దని కాటన్ వస్తువులు వాడి పర్యావరణాన్ని కాపాడాలని, ప్లాస్టిక్‌ను వాడడం వల్ల తామ భావితరాలు పూర్తిగా కలుషితమయిపోతాయని, తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా నేటి సమాజం మారాలని, ప్లాస్టిక్‌ను పూర్తిగా వాడడం మానివేసి తమకు భావితరాలకు మంచి బాటను ఏర్పాటు చేయాలని, ప్లాస్టిక్ వద్దు నార వస్తువులు ముద్దు అంటూ చేసిన చిన్నారుల ఫ్యాషన్‌షో పలువురి హృదయాలను కదిలించివేసాయి. చిన్నారుల ఆనంద వేదిక బుర్రకథ, అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం వంటి వివిధ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

గిటార్‌రోజా, బాల గణిత అవదాని సాయి, వంశీ పద్య దారణ, దివ్య, బి.మాధురి, ప్రనవి లక్ష్మిల డాన్సలు, హైదరాబాద్ కు చెందిన శశిదర్ ఫొటో ఎగ్జిబిషన్ చూపరులను కట్టిపడేసాయి. అనంతరం చిన్నారులను బారత్ అవార్డులతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కృష్ణ, పడాల రామకృష్ణారెడ్డి, గొలుగూరి ఆదిరెడ్డి, చిర్ల కనికిరెడ్డి, శ్యామ్ జాదూగర్, మాజిక్ ఫామిలి, అధిక సంఖ్యలో విద్యార్థులు, స్కూలు సిబ్బంది, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన కాంతులీనిన ఆదిత్య ఫార్మసీ కళాశాలల జాతీయస్థాయి సదస్సు




గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య విద్యాప్రాంగణంలో గల ఆదిత్యఫార్మసీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఫార్మసీ వారోత్సవాలలో భాగంగా నవంబర్23 వ తేదీన (శనివారం) "ఇండోజినోస్ టాక్సిన్స్ అస్ డిసీస్ఇనీషి ఏటింగ్ ఈవెంట్స్, ఏ న్యూ పారడైజ్మ్‌షిఫ్ట్"అనే అంశం పై నిర్వహించిన ఒకరోజు జాతీయ స్థాయిసదస్సుఫార్మా ఫిరంజర్ విజ్ఞాన కాంతులీనుతూ విజయ వంతంగా ఫలవంతంగా జరిగిందని ఆదిత్యఫార్మసీ కళాశాలల డైరెక్టర్ డా.కె.రవిశంకర్ తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి అధ్యక్షతవహించిన ఆదిత్య విద్యాసంస్థల వైస్.చైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి ప్రారంభోత్సవ ఉపన్యాసంలో మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు యొక్క ప్రాముఖ్యత, ఫార్మారంగంలోని నూతన ఆవిష్కరణలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అందుకు జర్నల్స్‌బాగా ఉపయోగపడతాయని,నేటి పోటీ ప్రపంచంలో విజయం సాధించడానికి ఎప్పట కప్పుడు ఫార్మారంగంలో సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సలహా ఇచ్చారు. నేటి ఈసదస్సు ఏఒక్క విద్యార్థికి ఉపయోగపడిన మా ప్రయత్నం ఫలప్రదం అయినట్లేనని డా.సుబ్రహ్మ ణ్యం వంటి నిష్ణాతులైన వారి సలహాలు భవిష్యత్ లో మీకు ఎంతోఉపయోగపడతాయని అన్నారు. విశిష్ట అతిథిగా బెంగుళూరు రిజెన్ బయోసైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సి.ఈ.ఓ,డా.సుబ్రహ్మణ్యం వంగల మాట్లాడుతూ ఈరోజులలో వ్యాపిస్తున్న అరుదైన వ్యాధుల గురించివాటికి మన డి.ఎన్.ఏ కి గల సంబంధం గురించి వివరించారు. భవిష్యత్‌లో మందుల వాడకం మనయొక్క డి.ఎన్.ఏ. ఆధారంగా తీసుకోవలసి ఉంటుందని చెప్పారు. నేడు 600 రకాల అరుదైనవ్యాధులను గుర్తించడం జరిగిందని పుట్టే ప్రతి శిశువు ఏదో ఒక అరుదైన వ్యాధితోపుడుతున్నారని అందుకు మన వాతావరణం,పరిసరాలపరిస్థితులే కారణం అని అన్నారు.అనంతరం ఆదిత్య యాజమాన్యం తరుపున దుశ్శాలువా,జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.ఈఫార్మా ఫిరంజర్ కార్యక్రమంలో పోస్టర్ ప్రజంటేషన్స్‌కు 210మంది, ఓరల్ ప్రజంటేషన్ కు39మంది, పాల్గొనగా క్విజ్, స్పాట్ గేమ్స్,ఫెటే, లక్కీడ్రా.సాంస్కృతిక కార్యక్రమాలతో ఆద్యంతం కార్యక్రమాలు విజ్ఞాదాయకంగా, ఉత్సాహంగా సాగాయి.

మన జిల్లా నుండే కాకుండా శ్రీకాకుళం, విశాఖపట్నం, పశ్చిమదావరి, కృష్ణా, గుంటూరు, చిత్తూరు జిల్లాలకు చెందిన 21 కళాశాలల నుండి సుమారు 600 మంది విద్యార్థులు సదస్సులో పాల్గొన్నారు.ఇతర జిల్లాల నుండి వచ్చేవిద్యార్థులకు భోజనం, వసతి, రవాణా తదితర ఏర్పాట్లు పట్ల వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేసారు.ఈకార్యక్రమంలో ఆదిత్య కాలేజీ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్.డా.కె.రవిశంకర్,ఆదిత్య ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.రవిశంకర్, ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయి బాబా 94వ జయంతి వేడుకలు

రావులపాలెం : పరిపూర్ణ మహావతార్ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 94 వ జయంతి జన్మదిన వేడుకలను రావులపాలెం శ్రీ సత్యసాయి సేవా పుష్పం ( సేవా కేంద్రంలో) శనివారం ఘనంగా నిర్వహించారు ఉదయం నగర సంకీర్తన డాక్టర్ కోనాల వెంకట రెడ్డి చేతులమీదుగా ప్రశాంతి పతాకావిష్కరణ అనంతరం భగవాన్ బాబా వారికి ఏకాదశ రుద్రాభిషేకం సీతారామశర్మ అవధాని బ్రహ్మత్వంలో యస్.వి.యస్.రెడ్డి,చెక్కా సూర్య ప్రకాష్,వెలగల హరి రామ చంద్రారెడ్డి,కర్రి వీరారెడ్డి దంపతులుచే శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం 94దివ్య జ్యోతులతో రావులపాలెం గ్రామ పురవీదులగుండా రథోత్సవం, మహానగరసంకీర్తన నిర్వహించారు.ఈ సందర్భంగా సాయి సంస్థలో విశేష సేవలు అందించిన సీనియర్ సేవాదళ సభ్యులు చిర్ల వెంకట రెడ్డి,సబ్బెళ్ళ సత్యనారాయణ రెడ్డి,వెలగల హరి రామచంద్రా రెడ్డి,కర్రి వీరారెడ్డి దంపతులను నూతన వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సాయి మందిరంలో కేక్ కటింగ్, ఊయాలసేవా నిర్వహించి మహామంగళ ఇచ్చారు అనంతరం ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో మన్యం పర్వత వర్ధనరావు, నడింపల్లి రామకృష్ణ రాజు,చిన్నం తారకరామా రెడ్డి,కొవ్వూరి బ్రహ్మరెడ్డి,పడాల వెంకటేశ్వర రెడ్డి,ఒంటెద్దు బంగారయ్య,మేడపాటి విజయ భాస్కర రెడ్డి,సత్తి సోమిరెడ్డి,ఒబ్బిలి రెడ్డి సాయి శంకర్,పెరవలి వెంకటేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.



**పరవాడ మండలము పెదముషిడివాడ గ్రామంలో వుంటున్న బలిరెడ్డి రాము ఆటోడ్రైవర్ కొద్దీ రోజుల క్రితం మరణించారు.శ్రీ మరిడిమాంబ ప్యాసింజర్ ఆటో యూనియన్, లంకెలపాలెం వారు రాము కుటుంబ సభ్యులకు డబ్బుల రూపంలో 50,000 ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ తదితర ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.**

# శ్రీసర్వ మంగళరామలింగేశ్వరస్వామి ఆలయంలో 19వ లక్ష రుద్రాక్ష పూజ




అమలాపురం: స్థానిక రవణంవీధిలోని శ్రీసర్వ మంగళరామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం (25వతేది) న లక్ష రుద్రపూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మాచిరాజు రవికుమార్ ఒకప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా సోమవారం కార్తికమాస మసశివరాత్రి, మహెూత్సవ పర్వదినం సందర్భంగా ఉదయం 8.31నిముషాలకు.19వ పంచముఖ రుధ్రక్ష పూజలో బాగంగా కుంకుమార్చన,గరిక, సిందూర, నాగవల్లి,పూజా కార్యక్రమాలతో ప్రారంభించడం జరుగుందని ఆయనతెలిపారు.ఈసందర్భంగా దేవాల యాలను సందర్శంచి వెబ్‌సైట్ కార్యక్రమాన్ని ప్రారంబించినట్లు తెలిపారు. ఈవెఫ్‌సైట్‌ను తన కుమారుడు మాచిరాజు సాయిశ్రవణ్‌రూపకల్పనచేసారు. ఈవెబ్‌సైట్‌లో వివిధ దేవాలయాలకు సంబందించి సమాచారం పొందుపరిచినట్లు తెలిపారు.ఆలయంనందు జరుగు పూజాకార్యక్రమాలు పొందవుపరచడం జరుగుతుందని భక్తులు ఈకార్యాక్రమాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు.ఈకార్యక్రమాల్లో బాగంగా దేవస్థానం గురుదేవులు వాడ్రేవు శ్రీనివాసరావు ఆద్వర్యంలో 19వ శతసహస్ర పంచముఖి రుద్రాక్ష పూజ,సర్వమంగళాదేవి అమ్మవారికి కుంకుమపూజలు,మోక్ష గణపతికి గరికి పూజ,షిరిడీ సాయిబాబ వారికి బిళ్వరాచ్చణ,ప్రసన్నఆంజనేయస్వామివారికి సిందూర,నాగవళ్ళిదళ పూజలు బ్రహ్మశ్రీ అల్లవరపు సుబ్రహ్మణ్యదీక్షతావదాని ఆచార్య బ్రహ్మత్సవ మును 22మందిబుుత్వుకులచే స్వామివార్ల కరుణాకతాక్షముతో ఈకార్యక్రమం జరుగుతుందన్నారు. 25వతెది సోమవారం ఉదయం మంగళవాయిధ్యములు వేదస్థుతి ఆలయప్రవేశం దత్తగురువులు వాడ్రేవు శ్రీనివాసులచే మహిమార్చుత పంచముఖి రుద్రాక్షలకు సంప్రూక్షణ జరుగుందని అన్నారు.

ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధి సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్,పురప్రముఖులచే దేశంలోని ప్రముఖపుణ్యక్షేత్రాలలోని నదుల గంగా జలంతో సంప్రూక్షణ కార్యక్రమం జరుగుతుందని ఆలయకమిటి వంశపరంపర దర్మకర్త రవి,కళాకూరి బుజ్జిలు తెలిపారు.ఈపూజ అనంతరం భక్తులు తీర్ధప్రసాధం స్వీకరించి స్వామి కతాక్షం పొందాలని కోరారు.

## ఆలిండియా బాక్సింగ్ పోటీలకు ఎంపికైన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు



కాకినాడ: స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అంతర కళాశాలల బాక్సింగ్ పోటీలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో పతకాలు సాధించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు తెలియజేశారు. ఆదికవి నన్నయ యూనివర్శిటీ అంతర కళాశాలల బాక్సింగ్ పోటీలు ఎమ్.వి.ఎన్.జె.ఎస్. మరియు ఆర్.వి.ఆర్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్, మల్కీపురంలో జరిగాయి. ఈ పోటీలలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో బి.ఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎల్.అజయ్ కుమార్ 90 కిలోల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం, బి.బి.ఎ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎమ్.సుమంత్ రెడ్డి 63 కిలోల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించగా బి.కాం తృతీయ సంవత్సరం చదువుతున్న ఎ.శ్రీనాథ్ 63 కిలోల విభాగంలో ద్వితీయస్థానంలో నిలిచి రజత పతకం సాధించారు. డిసెంబర్ 26 నుండి జనవరి 2 వరకు సి.సి.ఎస్.యు మీరట్‌లో జరగనున్న ఆలిండియా అంతర విశ్వవిద్యాలయాల బాక్సింగ్ పోటీలకు ఎల్.అజయ్ కుమార్, ఎమ్.సుమంత్ రెడ్డి ఎంపికైనట్లు ఆదికవి నన్నయ యూనివర్శిటీ క్రీడాధికారులు తెలియజేశారు. చక్కని ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచి బంగారు పతకాలను సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు అభినందించి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఉపయోగపడతాయని, ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు విద్యా సాంస్కృతిక అంశాలతో పాటు క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

అంతర కళాశాలల బాక్సింగ్ పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా॥ ఎన్ .శేషా రెడ్డి, సెక్రటరీ ఎన్ .కృష్ణ దీపక్ రెడ్డి , ఆదిత్య డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఫిజికల్ డైరక్టర్ పి.శ్రీను మరియు తల్లిదండ్రులు మరియు అధ్యాపకులు అభినందించారు.

# ఏపీ ఫైబర్ కేబుల్‌ను ధ్వంసం చేస్తున్నవారిపై చర్యలు చేపట్టాలి కలెక్టర్, ఎస్పీలకు వినతి



కాకినాడ: ఏపీఫైబర్ కేబుల్ ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు చేపట్టి ఏపీఫైబర్ కేబుల్ ఆపరేటర్లకు న్యాయం చేయాలని కోరుతూ ఏపీ ఫైబర్ ఆపరేటర్ల ఆధ్వర్యంలో కలెక్టర్,ఎస్పీలకు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బండారు కృష్ణమూర్తి మాట్లాడుతూ అతి తక్కువ నెలసరి రుసుముతో మూడు రకాల సర్వీసులు అయిన ఇంటర్నెట్, కేబుల్ టీవీ,టెలిఫోన్ మూడింటినీ కలిపి ఎఫ్‌టిటిహెచ్ టెక్నాలజీతో కేబుల్ వైరు ద్వారా సామాన్య ప్రజలకు అందించే పథకం ఏపీ ఫైబర్ నెట్ పథకం అన్నారు..రాష్ట్ర ప్రభుత్వంచే నడపబడుతున్న ఈ పథకం వల్ల ప్రైవేటు ఆపరేటర్లకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అపోహతో కొంతమంది ప్రైవేట్ కేబుల్ టీవీ, డిజిటల్ ఎంఎస్‌ఓలు తమ జిల్లాలో ప్రభుత్వ ఆస్తి అయిన ఏపీ ఫైబర్ నెట్ ఓఎఫ్సీ వైరు ధ్వంసం చేస్తున్నారని,జాయింట్ బాక్సులు ,ఇతర పరికరాలు గమనిస్తున్నారని,ఏపీ ఫైబర్ నెట్ పరిసరాలను ఒక సామాన్యులకు అందకుండా చేయడమే ధ్యేయంగా పని చేస్తూ ప్రభుత్వ ఆస్తులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.సామాన్య ప్రజలకు వినోదాన్ని పంచే సాంకేతిక పరిజ్ఞానాన్ని అతి తక్కువ ధరలలో అందిస్తున్న ఏపీ ఫైబర్ నెట్వర్క్ ప్రసారాలపై కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఏపీ ఫైబర్ ఆస్తుల ధ్వంసానికి పాల్పడుతున్నారని దీనివలన అటు సంస్థకు, ఇటు ప్రజలకు తీవ్ర అసౌకర్యం,ఆస్తి నష్టాన్ని కలుగ చేస్తున్నారన్నారు.దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొవాలన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఆస్తి అయిన ఏపీ ఫైబర్ నెట్ కేబుల్ వైర్ కత్తిరించడం ధ్వంసం చేయడం చట్టరీత్యా నేరమని ఒక సర్క్యులర్‌ను కలెక్టర్ ఆధ్వర్యంలో విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి.అర్జున్ రెడ్డి,పప్పు రెడ్డి,ముక్క శ్రీను, చలపతి, వాసు,శేఖర్, జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీకమాస మహోత్సవములు

## పలు శివాలయాలలో పాల్గొన్న వైకాపా నేత కేకే రాజు

అక్కయ్య పాలెం : పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఉత్తర నియోజకవర్గంలో వైకాపా సమన్వకర్త కె కె రాజు పలు శివాలయాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.

**12వ వార్డులో..**

విశాఖ ఉత్తర నియోజకవర్గం 12వ వార్డు రామకృష్ణ నగర్ శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస మహోత్సవం సందర్భంగా జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతు సత్యనారాయణ, రవిబాబు, సతీష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**34వ వార్డులో..**

విశాఖ ఉత్తర నియోజకవర్గం 34వ వార్డు రామచంద్రనగర్ కోలని శివాలయంలో కార్తీక మాస మహోత్సవం సందర్భంగా జరిగిన అన్నసమారాదన కార్యక్రమంలో ముఖ్య పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు. ఈ కార్యక్రమంలో 34వార్డు అధ్యక్షులు పైడి రమణ, హరి పట్నాయక్, సన్నీ,రాజు, రామారావు, ఆదిలక్ష్మి, గణపతి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**35వ వార్డులో....**

విశాఖ ఉత్తర నియోజకవర్గం 35వ వార్డు ఏల్లబిల్లివారి వీది శివాలయంలో కార్తీకమాస మహోత్సవం సందర్భంగా జరిగిన అన్నసమారాదన కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ముఖ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 35వార్డు అధ్యక్షులు కటుమూరి సతీష్, నూకరాజు, వై.యల్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ గుర్తింపుపై గీతం జిఎస్ఐబి దృష్టి

## గ్రాడ్యుయేషన్ డేలో డైరక్టర్ గౌతమ్‌రావు వెల్లడి





సాగర్‌నగర్ : అంతర్జాతీయ వాణిజ్యం, బ్యాంకింగ్, గ్లోబల్ లాజిస్టిక్స్ విద్యను అందించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటయిన గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్ఐబి) ప్రపంచంలోని ప్రముఖ సంస్థలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకోవడంతో పాటు అంతర్జాతీయ గుర్తింపు పై దృష్టి సాధించిందని జిఎస్ఐబి డైరక్టర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు పేర్కొన్నారు. ఎంబిఏ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు శనివారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డేలో ఆయన ప్రసంగించారు. గీతం విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహించే ఎంబిఏ, బిబిఏ, బికామ్ తదితర కోర్సులను గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ పరిధిలోకి తీసుకువచ్చి కార్పొరేట్ రంగానికి అవసరమైన మరిన్ని కోర్సులను ప్రారంభించే ప్రణాళిక రూపొందించామన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఐఐఎమ్ (బెంగుళూరు) ప్రొఫెసర్ ఎస్.రఘునాద్ మాట్లాడుతూ యువత ఆలోచనలను పెట్టుబడిగా పెట్టి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, సంపద సృష్టించడం ద్వారా దేశ ఆర్ధిక ప్రగతిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.

**బయోవేలి సిఇఓకు జిఎస్ఐబి ఫెలోషిప్**

విశాఖ లోని బయోవేలి సిఇఓ అమిత్ శ్రీవాత్సవకు జిఎస్ఐబి ఫెలోషిప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టార్టప్ ఇండియా ఉద్యమంలో యువతరం చురుకుగా పాలుపంచుకోవాలని సూచించారు. విశాఖలోని బయోవేలి నుంచి పలు విజయవంతమైన స్టార్టప్‌లను ప్రారంభించామని తెలిపారు.

**ఉత్తమ విద్యార్థికి డాక్టర్ కె.రోశయ్యా అవార్డు**

అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు గాను ఏటా డాక్టర్ కె.రోశయ్య పేరిట అందించే రూ. లక్ష అవార్డును కె.అఖిల్ అనే విద్యార్థి అందుకోగా గీతం ప్రెసిడెంట్ బంగారు పతకాన్ని వికాష్ కుమార్ శ్రీ వాత్సవకు, మహ్మద్ నూర్‌ఆలమ్‌కు బంగారు పతకాన్ని, టి.లోకేష్‌కు రజత పతకాన్ని, సి.లిఖితకు కాంస్య పతకాన్ని అందజేశారు.

అనంతరం ఎంబిఏ కోర్సు పూర్తి చేసిన 100 మంది విద్యార్థులకు డిగ్రీలను అందించారు. కార్యక్రమంలో డాక్టర్ కె.లుబ్జానిహర్, పలువురు సీనయర్ ప్రొఫెసర్‌లు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై బిజెపి సంబరాలు



విశాఖ సిటీ : బీజేపీ నగర కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటును పురస్కరించుకొని సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పూర్వాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పి.వి. చలపతిరావు, మాజీ ఎమ్మెల్యే పి. విష్ణు కుమార్ రాజు విచ్చేసారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఈ విజయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిన అతిపెద్ద పొలిటికల్ సర్జికల్ స్ట్రైక్ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కె సుహాసిని ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్‌విఎస్ ప్రకాష్ రెడ్డి, బి. నరేంద్ర ప్రకాష్, ఎన్. విజయానంద రెడ్డి, బుద్ధా లక్ష్మి నారాయణ, మాదేటి కనకారావు, టి.సుబ్బరామి రెడ్డి, ఎస్‌ఆర్‌కెకె ఎస్ జగపతి రాజా బహదూర్, కె. రత్న కుమారి, కె. రాజకుమారి, నగర ప్రధాన కార్యదర్శి ఎ. కేశవకాంత్, ఎ దామోదర్ యాదవ్, వి. లలిత మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పైవంతెన పైనుంచి పడిన కారు

**- ఒక మహిళ మృతి - ఇద్దరికి తీవ్రగాయాలు**

హైదరాబాద్: ఫ్లై ఓవర్‌పై నుంచి కారు ఒక్కసారిగా కింద పడటంతో కారులో ఉన్న ముగ్గురితో పాటు.. ఫ్లై ఓవర్ కింద ఉన్న ఇద్దరు తీవ్రంగా గాయపడగా ఒక మహిళ మృతి చెందింది. హైదరాబాద్ గచ్చిబౌలిలో ఈ ప్రమాదం జరిగింది. బయోడైవర్సిటీ ఫ్లై ఓవర్ పై నుంచి కారు ఒక్కసారిగా కింద పడింది. అయితే ఫ్లై ఓవర్ కింద నడుచుకుంటూ వెళుతున్న ఓ మహిళ కారు కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. కారులో ముగ్గురు వ్యక్తులు ఉండగా.. ఫ్లై ఓవర్ కింద ఉన్న మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. బయో డైవర్సిటీ ఫ్లై ఓవర్‌పై ఈ వారంలో ఇది రెండో ప్రమాదం కావడం గమనార్హం.

# నిట్‌లో 11 మంది విద్యార్థులపై సస్పెన్షన్ వేటు

వరంగల్ : చదువుల ఒడిలో మరోసారి మత్తు పొగలు చూరింది. విద్యాబుద్ధులు నేర్వాల్సిన పిల్లల్ని మైకంలో పడేసింది. దీంతో వరంగల్ నిట్‌లో గంజాయి సేవించినట్టు తేలిన 11 మంది ఇంజనీరింగ్ విద్యార్థులపై యూనివర్సిటీ యాజమాన్యం సస్పెన్షన్ వేటువేసింది. వారం క్రితం నిట్ క్యాంపస్‌లో గంజాయి సేవిస్తూ 11 మంది విద్యార్థులు సెక్యూరిటీ సిబ్బందికి పట్టుబడ్డారు. డీన్ నేతృత్వంలో నిట్ అధికారులు కమిటీ వేశారు. విచారణ చేపట్టిన క్రమశిక్షణ కమిటీ విద్యార్థులు గంజాయి తాగినట్టు తేలడంతో నిట్ నుంచి సస్పెండ్ చేసింది.

# నేషనల్ స్కూల్ గేమ్స్‌ను విజయవంతం చేయండి

## : మంత్రి మల్లాడి



యానాం : నియోజకవర్గంలో విద్యా శాఖ ,క్రిడలు ,టూరిజం శాఖల సంయుక్త ఆధ్వర్యంలోఈనెల 26 నుండి 30 వరకు 65వ నేషనల్ స్కూల్ గేమ్స్ అండర్19 బాలుర బాస్కెట్ బాల్ ఆటల పోటీలు నిర్వహించనున్నటు పుదుచ్చేరి అరోగ్య ,క్రీడా శాఖ మంత్రి మల్లాడి కృష్ణా రావు తెలిపారు ఈమేరకు స్థానిక విలేకరులతో మాట్లాడారు. స్థానిక డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇంటర్ నేషనల్ ఇండోర్ స్టేడియంలో జరుగునున్న నేషనల్ బాస్కెట్‌బాల్ స్కూల్ గేమ్స్‌ను విజయవంతం చేయాలని పుదుచ్చేరి ఆరోగ్య ,క్రీడల శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పేర్కొన్నారు . ఈ గేమ్స్ పుదుచ్చేరిలో జరగవలసి ఉండగా యానాం లో జరిగే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు .ఈ గేమ్స్‌కు 29 రాష్ట్రాలు అదే విదంగా యూనియన్ టెర్రిటరీల కు సంబంధించి క్రీడాకారులు విద్యార్థులు ,వ్యాయామ ఉపాధ్యాయులు ,కోచ్ లు క్రీడలకు సంబంధించిన తదితర అధికారులు యానం రానున్నట్లు తెలిపారు .వీరికి భోజన, వసతి ఇతర సౌకర్యములు ఎటువంటి లోటు రాకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు .26వ తేదీ ఉదయం గేమ్స్ కు సంబంధించి ప్రారంభోత్సవ సభ ఇండోర్ స్టేడియంలో జరుగుతుందని తెలిపారు ..అదేవిధంగా ఈ గేమ్స్ ఏర్పాట్లపై సంబంధిత అధికారులు వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. శనివారం సాయంత్రం క్రీడా విద్యార్థుల వసతి ,భోజనాల ఏర్పాట్లు తదితర సంబంధించిన వాటిని పరిశీలిస్తానని విలేకరుల సమావేశంలో తెలిపారు .ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజ, నూతన ఎస్పీ భక్తవత్సలం, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

# వైభవంగా మార్గశిర మాసోత్సవాలకు ఏర్పాట్లు

- శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు
- నవంబర్ 27 నుండి డిసెంబర్ 26 వరకు
- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం
- ఉత్సవాలకు ఉచిత బస్సులు
- నెలరోజులు సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉప కమిషనర్, ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి





విశాఖపట్నం: శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరిగే మార్గశిర మాసోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఉప కమిషనర్, కార్యనిర్వాహక అధికారి ఎన్‌విఎస్‌ఎన్ మూర్తి తెలిపారు. శనివారం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల సహాయ సహకారాలతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేశామన్నారు. ఈనెల 27వ తేదీ నుండి వచ్చే నెల 26వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. క్యూలైన్ల ఏర్పాటు, అవసరమైన విద్యుత్ దీపాలు, అలంకరణ ఏర్పాటు చేశామన్నారు. అమ్మవారికి ప్రీతిపాత్రమైన లక్ష్మీ వారాలు ఐదు పర్యాయాలు వస్తున్నాయని, నవంబర్ 28 డిసెంబర్ 5, 12 , 19 తేదీలలో విశేష సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లను చేశామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, దొంగతనాలు జరగకుండా చూసేందుకు పోలీసు బందోబస్తు ఉంటుందన్నారు. అమ్మవారి ఆలయంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టడం ఆలయ సిబ్బంది బాధ్యత అని, చుట్టుప్రక్కల పారిశుద్ధ్య పనులను జీవీఎంసీ అధికారులచే నిర్వహిస్తారని చెప్పారు. అందరికీ త్రాగు నీరుతోపాటు క్యూలైన్లలో మజ్జిగ సరఫరా, ఉచిత ప్రసాద పంపిణీ ఉంటుందన్నారు. గుడి పరిసరాలలో మద్యం, మాంసం విక్రయాలు నిషేధించామని, 20 తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందని డిసెంబర్ 19 తేదీన మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని దానికి సుమారు 20 వేలమంది హాజరవుతారన్నారు. ఆర్టీసీవారు సింహాచలం, ఆరిలోవ, గాజువాక, పెందుర్తిల నుండి దేవస్థానానికి ప్రత్యేక ఉచిత సిటీ బస్సు సర్వీసును ఏర్పాటు చేశారన్నారు రెండు మెడికల్ క్యాంపులు, 3 ప్రసాద అమ్మకం కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 26వ తేదీన సూర్య గ్రహణం సందర్భంగా ఉదయం 11 గంటలకు ఆలయం మూసివేసి మహా సంప్రోక్షణ అనంతరం రాత్రి 7 గంటలకు దర్శనం ప్రారంభిస్తామని చెప్పారు. ప్రముఖులకు విఐపి దర్శనాలు ఉదయం 7 నుండి 9 గంటల వరకు మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు మాత్రమే నిర్వహిస్తామన్నారు. వృద్ధులు వికలాంగులకు ప్రత్యేక దర్శనం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఉచిత దర్శనంతో పాటుగా టిక్కెట్టుపై ప్రత్యేక దర్శనాలు కూడా ఏర్పాటు చేశామన్నారు

నెల రోజులు ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రార్ధనలు వైశిష్ఠ్యము అంశంపై చాగంటి ప్రవచనం





విశాఖపట్నం : చాగంటి సత్సంగం విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో ప్రార్ధనలు వైశిష్యము అనే అంశంపై 3వ రోజు ప్రవచన కార్యక్రమము శ్రీ విష్ణు సహస్రనామ సంకీర్తన సత్సంగ సభ్యులచే సామూహిక శ్రీవిష్ణు సహస్రనామ పారాయణ గోవిందనామ సంకీర్తన, హనుమాన్ చాలీసాతో ప్రారంభమైంది. తదుపరి సంగీత జనకులం వ్యవస్థాపకులు ఐ.వి.ఎస్. శాస్త్రికి మంగళధ్వని, వేద మంత్రోచ్చరణల మధ్య సాంప్రదాయ రీతిలో పాదపూజ నిర్వహించి చాగంటి విశేష పురస్కారాన్ని చాగంటి సత్సంగం కార్యదర్శి పి. అనంత రామాచారి చాగంటి విశేష పురస్కార పత్రాన్ని అందజేసారు. పోతన రాసిన పద్యాలు రత్నాలుగా భాసిల్లుతూ సృష్టిలో శాస్వతంగా నిలుస్తాయన్నారు. భగవంతునిపైన విశ్వాసాన్ని ఉంచి ప్రార్ధన చేస్తే పరమాత్మ కృప కలుగుతుందన్నారు. ఆపదల నుండి కాపాడగలిగే శక్తి దైవానికి మాత్రమే ఉందన్నారు. భగవంతుని రక్షణకు మించిన రక్షణ ఈలోకంలో మరెక్కడా లేదు. మనిషి అన్నాక జీవితంలో కష్ట సుఖాలు తప్పవని వాటిని ఎదుర్కొకలిగినప్పుడే జీవితం అంటే ఏమిటో తెలుస్తుందన్నారు. ఊపిరి ఆగిపోతే అన్ని బంధాలు తెగిపోతాయి ఎన్ని జన్మలెత్తిన తెగని బంధం భగవంతునితోనే ఉంటుందన్నారు. కుంతీదేవి జీవితంలో జరిగిన అనేక సంఘటనలను వివరించారు. పలు జన్మలు పొందడంకంటే ఇదే చివరి జన్మగా మోక్షాన్ని అనుగ్రహించు పరమాత్మ అని వేడుకోవాలి. పుట్టుకతోనే అనేక రకాల అనుబంధాలు ఏర్పడతాయి అట్టి అనుబంధాలు నెమ్మదిగా తొలగించుకొని పరమాత్మని చేరుకోవాలి.

ఈ కార్యక్రమంలో చాగంటి సత్సంగ సభ్యులు, అత్యధిక సంఖ్యలో భక్తులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. గురజాడ కళాక్షేత్రం భక్తులతో కిక్కిరిసింది. స్వామివారిని ఐ.టి. ఛీఫ్ కమీషనర్ ఓంకారేశ్వర్ పూలమాలతో సత్కరించారు.



# బంగ్లాపై భారీ ఆధిక్యం : తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన కోహ్లీ సేన..

కోల్‌కతా: బంగ్లాదేశ్‌తో జరుగుతున్న డే/నైట్ టెస్టులో భారత్ 347/9 వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో బంగ్లాదేశ్‌పై 241 పరుగుల ఆధిక్యం లభించింది. ఓవర్ నైట్ స్కోరు 174/3తో రెండో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ దూకుడుగా ఆడింది. ఈ క్రమంలో రహానే (51) అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న తర్వాత తైజుల్ ఇస్లాంకు వికెట్ సమర్పించుకున్నాడు. ఆ తర్వాత కోహ్లీ సెంచరీతో చెలరేగాడు.

టెస్టుల్లో 27వ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. రహానే అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన జడేజా ఎక్కువ సేపు నిలబడలేక పోయాడు. 12 పరుగులు చేసి అబు జాయెద్ బౌలింగ్‌లో బౌల్డయ్యాడు.

ఆ తర్వాత నుంచి వికెట్ల పతనం ప్రారంభమైంది. 136 పరుగులు చేసిన కోహ్లీ ఆరో వికెట్‌గా వెనుదిరిగిన తర్వాత వికెట్లు టపటపా రాలిపోయాయి. అశ్విన్ (9), ఉమేశ్ యాదవ్, ఇషాంత్ శర్మలు డకౌట్ అయ్యారు.

అనంతరం క్రీజులోకి వచ్చిన షమీ సిక్సర్, ఫోర్‌తో పది పరుగులు చేశాడు. ఆ వెంటనే కోహ్లీ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు. బంగ్లా బౌలర్లలో అల్ అమీన్ సైన్, ఇబాదత్ సైన్‌లు చెరో మూడు వికెట్లు పడగొట్టగా, అబు జాయెద్ రెండు, తైజుల్ ఇస్లాం ఓ వికెట్ పడగొట్టాడు.

# గ్రామ, వార్డు సచివాలయాల ద్వారానే సమస్యల పరిష్కారం

## - రాష్ట్ర పౌర సరఫరాల కమీషనర్ కోన శశిధర్

విశాఖపట్నం: గ్రామ, వార్డు సచివాలయాలు ద్వారానే సమస్యలు పరిష్కారం కావాలని రాష్ట్ర పౌర సరఫరాల కమీషనర్ కోన శశిధర్ పేర్కొన్నారు. విజయవాడ నుండి నవశకం సర్వేపై ఆయన శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే వలన ఎంతో మంది ప్రజలు లబ్ది పొందుతారని ఆయన తెలిపారు. సర్వేకు సంబంధించి వాట్సప్ గ్రూపు ఎప్పటికప్పుడు చూస్తూ ఉండాలన్నారు. ఎక్కడ ఇబ్బందులు ఉన్నా తెలియజేయాలని చెప్పారు. డేటా ఎంట్రీలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఎంపిడిఓలు మ్యాపింగ్ చేయాలని, ఆలాగే సచివాలయాల కోడ్ లు తెలియజేయాలన్నారు. సచివాలయాలు పూర్తి అయిన తరువాత గ్రామ, వార్డులకు సంబంధించిన ప్రజలు సమస్యలు అక్కడే పరిష్కరించాలని చెప్పారు. జనవరి 1వ తేదీ నుండి సచివాలయాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. సర్వే చేసినపుడు ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతంనకు వలస వెళ్లిన వారు ఉంటారు. వారు ఏ జిల్లాలో ఉన్నా వారికి సంబంధంచిన డేటా కనిపిస్తుందని, వారిని అక్కడే అడిగి శాశ్వతంగా వచ్చారా లేదా తాత్కాలికంగా వచ్చారో కనుక్కొని వివరాలను శాశ్వత ప్రాంతంలోనే వారి డేటాను ఉంచాలన్నారు. సి.ఎఫ్.ఎం.ఎస్.కు సంబంధించి వివరాలను హరీంద్ర ప్రసాద్ వివరించారు. ఈ సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి కన్నబాబు మాట్లాడారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ -2 ఎంవి సూర్యకళ, ఉప కలెక్టర్ సిహెచ్ రంగయ్య, జడ్పి సిఇఓ రమణమూర్తి, డిఆర్డిఎ పిడి విశ్వేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జయ ప్రకాష్, డిఎఓలు నిర్మల భాయ్, శివ ప్రసాద్, ఎన్.ఐ.సి. మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com